# కరీంనగర్ వార్త



సోమవారం 28, నవంబర్ 2022 | 16 పేజీలు


## మోడీ నోట...నేతన్న మాట



జి 20 లోగోను ప్రధానికి పంపిన వెల్ది హరిప్రసాద్

మూడు రోజుల పాటు మగ్గంపై నేసిన లోగో

జి 20 కి అతిథ్యం ఇవ్వడం గర్వకారణం అంటూ లేఖ

16లో...




## సింగరేణి ఎన్నికలపై కదలిక

గుర్తింపు ఎన్నికలపై ఆసక్తిగా కార్మికలోకం

సింగరేణిలో సీఎం యాత్రకు టీబీజీకేఎస్ శ్రీకారం.?

2లో...

**రామగిరి, నవంబర్27, ప్రభాతవార్త:** సింగరేణి సంస్థలో గుర్తింపు సంఘంగా 2018లో గెలిచిన టీబీజీకేఎస్ కాలపరిమితి ముగిసి ఏడాదికి పైగా కావస్తోంది. ఈ క్రమంలోనే ఎన్నికలు తక్షణమే నిర్వహించాలని వివిధ కార్మిక సంఘాల డిమాండ్‌తో పాటు పలువురు కోర్టు మెట్లెక్కడం కూడా జరిగింది. కాగా ఎన్నికల విషయమై ప్రస్తుతం పూర్తి స్థాయిలో ఎటూ తేల్చలేకుండా సింగరేణి సంస్థ కాలం గడుపుతోందని వివిధ కార్మిక సంఘాల్లోంచి విమర్శలు గుప్పుమంటున్నాయి. ఇటీవలే కేంద్ర కార్మిక శాఖ తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని, డిసెంబర్ 9వరకు నిర్ణయం చెప్పాలని కండిషన్ పెట్టింది. దీంతో సంస్థ గుర్తింపు ఎన్నికలపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందోనని సింగరేణి వ్యాప్తంగా గుర్తింపునకు కార్మికలోకం ఆసక్తిగా ఎదురుచూస్తోంది.

## బండి సంజయ్ అరెస్ట్

నిర్మల్ వెళ్తున్న బండి సంజయ్‌ను అడ్డుకున్న పోలీసులు

కోరుట్ల సమీపంలో వెంకటాపూర్ వద్ద అరెస్ట్

బండి సంజయ్‌ను కరీంనగర్ తరలిస్తున్న పోలీసులు

బీజేపీ శ్రేణుల ఆందోళన - ఉద్రిక్తత

సభకు వెళ్ళి తీరుతా: బండి సంజయ్

**జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త :** ప్రజా సంగ్రామ యాత్రకై బాసర వెళుతున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్‌ను జగిత్యాల జిల్లా కోరుట్ల సమీపంలోని వెంకటాపూర్ వద్ద పోలీసులు ఆదివారం రాత్రి అరెస్ట్ చేశారు. పాదయాత్రకు అనుమతి లేదని అందుకోసమే అరెస్ట్ చేస్తున్నామని పోలీసులు తెలిపారు. దీంతో బండి సంజయ్‌కు పోలీసుల మధ్య కొద్దిసేపు వాదన జరిగింది. నేను గుడికి వెళుతున్నాని ఈ ప్రాంతంలో మీటింగ్ పెట్టడం లేదని నన్ను ఎందుకు అరెస్ట్ చేస్తారని బండి సంజయ్ పోలీసులపై తీవ్రంగా మండిపడ్డారు. బీజేపీ కార్యకర్తలు పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేసి రోడ్డుపై ధర్నా చేయడంతో పోలీసులు వారిని అక్కడి నుండి పంపించి వేశారు.

2లో...







## నగర శివారు కాలనీల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

ప్రజలు అభివృద్ధికి సహకరించాలి

మంత్రి గంగుల కమలాకర్

కరీంనగర్ బ్యూరో,ప్రభాతవార్త: కరీంనగర్ పట్టణ ప్రజలు అభివృద్ధికి సహకరించాలని రాష్ట్ర బీసీ సంక్షేమ,పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు.

2లో...

## అర్హులైన వారందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**తంగళపల్లి, ప్రభాతవార్త :** 18 సంవత్సరాలు పూర్తయిన ప్రతి యువతీ, యువకులందరూ ఓటర్లుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఆదివారం తంగళపల్లి మండల కేంద్రంలోని పోలింగ్ బూత్‌లు 182, 183, 184, 185, 186, 187, 188, 189లలో చేపట్టిన ప్రత్యేక ఓటరు నమోదు క్యాంపెయిన్ కార్యక్రమాని న జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణ-2023 కార్యక్రమం ప్రభావవంతంగా చేపట్టేందుకు బూత్ స్థాయి అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రత్యేక సవరణ-2023 కార్యక్రమంలో భాగంగా ఈ నెల 26, 27న తిరిగి డిసెంబర్ 3, 4 తేదీలలో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



2లో...

# బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ అరెస్ట్

మొదటి పేజీ తరువాయి...

ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ.. నిర్మల్‌లో నాయకులను కార్యకర్తలు ఎస్పీని కలవడానికి వెళితే అరెస్ట్ చేసి వారి వారి షాపులను మూసివేయడం ఎంతవరకు సమంజసం అని ప్రభుత్వం వెంటనే అరెస్ట్ చేసిన కార్యకర్తలను నాయకులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సోమవారం మధ్యాహ్నం వరకూ వేచి చూస్తామని అప్పటి వరకు బీజేపీ నాయకులను కార్యకర్తలను విడుదల చేయకపోతే బాగుండదని పేర్కొన్నారు. పోలీసులు బండి సంజయ్ కుమార్‌ను ఉద్రిక్త పరిస్థితుల మధ్య జగిత్యాల మీదుగా కరీంనగర్‌కు తరలించారు. అదలా ఉండగా కోరుట్ల సమీపంలో





వెంకటాపూర్ వద్ద బండి సంజయ్‌ను పోలీసులు అడ్డుకోవడం, అరెస్ట్ చేయడం తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీసింది.

**సభకు వెళ్ళి తీరుతా..** సోమవారం భైంసాలో జరగనున్న సభకు వెళ్ళి తీరుతానని బండి సంజయ్ స్పష్టం చేశారు. న్యాయస్థానం తలుపు తట్టైనా ప్రజా సంగ్రామ సభలో పాల్గొంటామని అన్నారు. మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి దేవేంద్రపడ్నావిస్ ఈ సభకు వస్తుండగా చివరి నిమిషంలో అడ్డుకోవడం తగదని అన్నారు. భైంసాను కాపాడలేని ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని ఏం కాపాడతారని నిలదీశారు. భైంసా ఎమైనా నిషేధిత ప్రాంతమా అని ఆయన ప్రశ్నించారు.

# సింగరేణి ఎన్నికలపై కదలిక

మొదటి పేజీ తరువాయి...

**మొదటి గుర్తింపులో నేరవేరని సమస్యలు :** తెలంగాణ ఏర్పడిన అనంతరం మొదటిసారిగా సింగరేణిలో గుర్తింపు సంఘంగా టీబీజీకేఎస్‌ను కార్మికులు అధిక మెజార్టీతో గెలిపించారు. అయితే టీబీజీకేఎస్ పదవి కాలంలో కార్మికులకు కోరుకున్నతంగా న్యాయం జరుగకపోవడంతో సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయి. అంతే కాదు సింగరేణిలోని కార్మికుల సమస్యలపై గెలిచిన గుర్తింపు సంఘంతో పాటు తాను కూడా ప్రత్యేక శ్రద్ధ పెట్టలేదని సీఎం కేసీఆర్ తానే స్వయంగా కార్మికులతో గత ఎన్నికల సమయంలో 2017అక్టోబర్ 8న ప్రగతిభవన్‌లో సింగరేణి కార్మికుల ఆత్మీయ సమ్మేళనంలో ఒప్పుకున్నారు. ఈ సమావేశంలో సింగరేణి కార్మికుల సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరించడంలో గుర్తింపు సంఘంతో పాటు తాను విఫలమయ్యామని ఈక్రమంలో తానే ప్రత్యేక దృష్టితో సమస్యలను పరిష్కరిస్తానని ఆత్మీయ సమ్మేళనంలో ఇచ్చిన హామీ.. హామీగానే ఉంది.

**సభ్యత్వంతో సంబంధం లేకుండా న్యాయమెక్కడ.?:** రెండు సార్లూ టీబీజీకేఎస్ కార్మికుల దయతోనే గెలిచింది. అయితే ప్రస్తుతం కార్మికుడు క్వార్టర్ మారితే పర్సనల్ విభాగంలో లంచం.? గనుల్లోంచి పైన డ్యూటీకి కావాలంటే సెక్రటరీకి లంచం.? ఈక్రమంలో సంఘంలో సభ్యత్వంతో సంబంధం లేకుండా ప్రతి కార్మికునికి తక్షణ న్యాయం జరిగేలా కృషి చేయడమే లక్ష్యమని, అదే విధంగా కంపెనీ ఆసుపత్రిల్లో డాక్టర్ల విధుల నిర్వహణ, సిబ్బంది పనితీరుపై ప్రత్యేక పరిశీలనలు 2017నాటి కార్మిక ఆత్మీయ సమ్మేళనంలో స్వయంగా సీఎం పేర్కొనడం వంటివి అటక్కెకాయి.? వాటికి ఊదహారణలే బంగారు తెలంగాణ రాష్ట్రంలోని పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలోని అధికారుల తీరు స్థానిక సెంటినరీకాలనీ ఆర్జీ3 డిస్పెన్సరీలో అడ్రియా లాంగ్‌వాల్ ప్రాజెక్టులోని ఇద్దరు కార్మికులకు డిప్యూటేషన్ లేటర్లు లేకుండా అధికారుల పైరవీలతో రెండు సంవత్సరాలకు పైగా విధులు నిర్వహించడం.? ఆనధికారికంగా కొనసాగుతున్నారని కథనాలు రావడంతో కార్మికులను గనిలో దించుతున్నారు అధికారులు. క్వారీ ఆనధికారికంగా కొనసాగిన సమయంలో ఏవరికైన ఏమైన జరిగితే ఏవరిది బాధ్యత.? రెండు సంవత్సరాలకు పైగా ఈ తంతు జరుగుతున్నా నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలేవి.? ముడుపుల వ్యవహారమే కారణామా అని వివిధ కార్మిక సంఘాల్లోంచి గుసగుసలు వినిపిస్తున్నాయి. అదే విధంగా గత సెప్టెంబర్‌లో సింగరేణి కాంట్రాక్టు కార్మికులు హక్కుల సాధనకు నిరవధిక సమ్మె చేస్తే సమ్మెను ఆర్జీ3 ఏరియాలోని ఆఫీస్‌బాయ్‌లు పాల్గొన్నారు. సమ్మె కాలం అనంతరం ఆర్జీ3 ఏరియాలో ఏళ్ళుగా బదిలీ కాకుండా పాతుకుపోయిన ఇద్దరు అధికారుల పైలోగుట్టుతో పై స్థాయి అధికారులకు తప్పుడు నివేధికలు సమర్పించి కార్మికులను కుదించి వారికి కడుపుకోత మిగిలిచడంలో కీలకంగా పని చేశారని విమర్శలు గుప్పుమంటున్నాయి, అదే విధంగా ఆర్జీ3 ఏరియాలోని ఓ కార్మికునికి సమాచారం లేకుండా ` డైరెక్టర్ స్థాయిలో ట్రాన్స్ ఫర్ చేయడం.? ఇటీవలే మహిళలు క్వార్టర్లో నెలకొన్న సమస్యలపై జీయంకు విన్నవించడంకు వస్తే ఒకరు నిర్లక్ష్యంగా (దురుసుగా) మాట్లాడటం.? స్వయంగా ఆ మహిళ ఎస్ఓటూ జీయం ముందు ఆవేదన వ్యక్తం చేయడం కోస మేరుపు. కానీ చర్యలు మాత్రం శూన్యం. అదే విధంగా భూ నిర్వాసిత కార్మికులు కోరుకున్న చోట పోస్టింగులు ఇవ్వకపోవడంతో పాటు ఆయా భూ నిర్వాసిత కార్మికులను కిచపర్చి ఆర్జీ3 ఏరియాల్లో ఏళ్ళుగా బదిలీ కాకుండా పాతుకుపోయిన పలువురు అధికారులు మాట్లాడటం.? టీబీజీకేఎస్‌లో సభ్యత్వంతో సంబంధం లేకుండా సీఎం ఇచ్చిన హామీ న్యాయమేక్కడో.? ఆర్జీ3 ఏరియలో అద్దంపడుతోందని ఆయా కార్మికుల్లోంచి, నాయకుల్లోంచి గుసగుసలు గుపుమంటున్నాయి.

సింగరేణిలో సీఎం యాత్రకు టీబీజీకేఎస్ శ్రీకారం.?

2017లో సింగరేణి కార్మికులతో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో సీఎం ప్రకటించారు. స్వయంగా తానే సింగరేణిలో కార్మికుల సమస్యల పరిష్కారానికి సింగరేణి వ్యాప్తంగా యాత్రను చేస్తానని కార్మికుల్లో ఉన్న సమస్యల్ని క్షుణ్ణంగా తెలుసుకొని పరిష్కారిస్తానని తెలంగాణ ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ గతంలో ఇచ్చిన హామీ ఇచ్చారు. ఈ హామీ ఇచ్చి ఐదేళ్లు గడుస్తున్న ఈ దిశగా అడుగులు పడలేదు. ఈ క్రమంలో ఎన్నికల జరిగేతే ఓటమి తప్పదని ఈ సంఘం నాయకుల్లోంచి వినిపింస్తోంది. ఈ క్రమంలో టీబీజీకేఎస్‌లో ఉన్న ముఖ్యనాయకులు ఎక్కువగా పెద్దపల్లి జిల్లా రామగుండం డివిజన్‌లోనే ఉడటంతో ఇటీవలే జరిగిన సమావేశంలో నిర్ణయంను తీసుకున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది. సీఎంతో సింగరేణిలోని ఏదో ఒక ఏరియాలో సీఎం యాత్రకు శ్రీకారం చుట్టాలని అది గుర్తింపు ఎన్నికల ప్రకటన ముందే (జగిత్యాల జిల్లా 7న నూతన కలెక్టర్ కార్యాలయం) క్రమంలో చేప్పట్టి కార్మికుల్లో టీబీజీకేఎస్ సంఘంపై నమ్మకం కలిగించి మూడో దఫా సింగరేణిలో గుర్తింపు సంఘంగా టీబీజీకేఎస్ గెలవాలని భావిస్తోందని తెలుస్తోంది.?

# కేసీఆర్ ప్రభుత్వాన్ని కూకటి వేళ్ళతో పెకలించేదాకా విశ్రమించవద్దు



**రాష్ట్రంలో టీఆర్ఎస్ గ్రాఫ్ పడిపోతుంది**
**ప్రజల్లో టీఆర్ఎస్ ప్రభుత్వంపై వ్యతిరేకత మొదలైంది**
**బిజెపి జిల్లా కార్యవర్గ సమావేశంలో దిశ నిర్దేశం**
**ఎమ్మెల్యే ఈటల రాజేందర్**

**కరీంనగర్ ప్రతినిధి,ప్రభాతవార్త:** కేసీఆర్ ప్రభుత్వాన్ని కూకటి వేళ్ళతో పెకలించేదాకా విశ్రమించవద్దని మాజీ మంత్రి, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో టీఆర్ఎస్ గ్రాఫ్ పూర్తిగ పడిపోయిందని, రాబోయేది బిజెపి ప్రభుత్వమే అని పేర్కొన్నారు. ఆదివారం కరీంనగర్ లోని శుభమంగళ గార్డెన్‌లో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగడి కృష్ణారెడ్డి అధ్యక్షతన బిజెపి జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యవర్గ సమావేశంలో రాష్ట్రంలో ప్రస్తుత నెలకొన్న రాజకీయ పరిస్థితులు, పార్టీ పరంగా చేపడుతున్న కార్యక్రమాలు, సంస్థాగత బలోపేతం వంటి వివిధ అంశలపై చర్చించి, ముసాయిదా తీర్మానాలు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా మాజి మంత్రి, ఎమ్మెల్యే ఈటల రాజేందర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ పచ్చి అబద్దాలు చెప్తున్నాడని, రాష్ట్ర ఎక్కడ బంగారు తెలంగాణ అయిందో చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంను బంగారు తెలంగాణ చేయకుండానే అబద్ధాలు చెబుతూ ఇప్పుడు ఏకంగా బంగారు భారత్ చేస్తానని చెప్పడం కెసిఆర్ విజ్ఞాతకే వదిలేస్తున్నానన్నారు. తెలంగాణలో ఎక్కడ చూసిన ఆత్మహత్యలే, ఎవరిని కదిలించిన కన్నీళ్లే అని అన్నారు. రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం పట్ల తీవ్రమైన వ్యతిరేకత నెలకొందన్నారు. కెసిఆర్ పాలన విరగడవ్వాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లిన యువత బిజెపి చేపట్టే కార్యక్రమాలకు స్వచ్ఛందంగా కాషాయ జెండా పట్టుకొని తరలివస్తున్నారని తెలిపారు. రాబోయె రోజుల్లో బిజెపి నాయకులు, కార్యకర్తలపై నిర్భంధాలు పెరుగుతాయన్నారు. ప్రశ్నిస్తే పోలిసుల చేత కేసులు పెట్టిస్తు, జైల్లలో పెడుతున్నారని, హౌజ్ అరెస్టులు చేస్తున్నారని ఆరోపించారు. ఇబ్బందులన్ని తాత్కలికమేఅని, పార్టీ జాతీయ నాయకత్వం పూర్తిగా అండగా ఉంటుందన్నారు. కేంద్రం ప్రభుత్వం తెలంగాణ పట్ల వివక్ష చూపేడుతుందని టిఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తుందన్నారు. గ్రామ పంచాయితీలకు వెళ్లి చూస్తే కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి కోసం ఎన్ని నిధులు ఇస్తుందో అర్థమవుతుందన్నారు. అనంతరం బిజెపి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో బిజెపి శ్రేణులు చేపట్టల్సిన కార్యక్రమాలపై దిశ నిర్దేశం చేశారు. బిజెపిపై ముఖ్యమంత్రి కెసిఆర్ విషప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. టిఆర్ఎస్ నేతల ఆరోపణలు, విషప్రచారణలను ఎక్కడికక్కడ తిప్పి కొట్టాలన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ చేపడుతున్న ఐదవ విడత ప్రజాసంగ్రామ యాత్ర భాసర నుంచి కరీంనగర్ వరకు కొనసాగుతుందని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బిజెపి శ్రేణులు సోషల్ మీడియా, మీడియాను విరివిగా ఉపయోగించుకోవలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రభాకర్, చొప్పదండి మాజి ఎమ్మెల్యే బొడిగ శోభ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంమ్‌గోపాల్‌రెడ్డి, శివరామకృష్ణయ్య, పార్లమెంట్ కన్వీనర్ ప్రవీణ్‌రావు, బిజెపి ప్రజాప్రతినిధులు, కార్యకార్తలు పాల్గొన్నారు.

# నగర శివారు కాలనీల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

మొదటి పేజీ తరువాయి...

నగర పాలక సంస్థ శివారు కాలనీలపై ప్రత్యేక దృష్టిసారిస్తామని పేర్కొన్నారు. ఆదివారం కరీంనగర్ 9వ డివిజన్ పోచమ్మ వాడ, గ్యాస్‌గోదాం, ఆటోనగర్‌లో కోటి పద్నలుగు లక్షలతో, ఫిల్టర్‌బెడ్ ప్రాంతంలో రెండు కోట్ల యాభై లక్షలతో ప్రహరి గోడ, అంతర్గత రహదారులు, డ్రైనేజి నిర్మాణ పనులకు మేయర్ యాదగిరి సునీల్‌రావుతో కలసి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన తర్వాత నగరు ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య డంప్యాడ్‌కు శాశ్వత పరిష్కార చూపమని తెలిపారు. నగరంలో మట్టి రోడ్లను సిమెంట్ రోడ్లుగా మార్చుతున్నామని అన్నారు. ఎన్నో ప్రభుత్వాలు మారిన పోచమ్మవాడ, ఆటొనగర్‌లో అభివృద్ధి జరగలేదన్నారు. గడిచిన నాలుగు ఏండ్లలో ముఖ్యమంత్రి కెసిఆర్ చొరవతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టమన్నారు. మరో ఏడాదిలో నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు. 9వ డివిజన్‌కు పెద్ద మొత్తంలో నిధులు కేటయించమన్నారు. అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సేవా ఇస్లావత్, కార్పొరేటర్లు ఐలేందర్ యాదవ్, గందె మాధవి, దిండిగాల మహేష్ మున్సిపల్ అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి

మొదటి పేజీ తరువాయి...

ప్రతి పోలింగ్ కేంద్రం వారీగా అర్హులైన నూతన ఓటర్లను గుర్తించి నమోదు చేయాలన్నారు. జనవరి 1, 2023 నాటికి 18 సంవత్సరాలు నిండే యువతీ యువకులతో పాటు దివ్యాంగులు మరియు ట్రాన్స్‌జెండర్లను ఫారం-6 ద్వారా ఓటర్లుగా నమోదు చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఓటర్లకు వారి వివరాలలో మార్పులు చేర్పులకు అవకాశం లభించడం జరుగుతుందని బిఎల్‌వోలు ఇంటింటి సర్వే ద్వారా ఓటర్లను చైతన్యవంతులను చేయాలని, చనిపోయిన వారి వివరాలను జాబితా నుండి తొలగించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రంలో బూల్ లెవెల్ అధికారులు, ఎలక్షన్ సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలని అధికారులను ఆదేశించారు. ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో తుది ఓటర్ల జాబితా ప్రచురణఖు ముందు ఒకటికి



రెండు సార్లు ఫోటోలు, పేర్లు, ఇతర వివరాలను బూత్ స్థాయి అధికారులు సరిచూసుకోవాలని అన్నారు. ఓటర్ల జాబితాలో పేర్ల తొలగింపు ఎలక్షన్ కమిషన్ నిబంధనల మేరకు జరగాలని, పోలింగ్ స్టేషన్ పరిధిలో వచ్చిన ఫారం-7 దరఖాస్తులను పరిశీలించి సదరు ఓటర్లు శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వలస వెళ్లారా లేదా అనే అంశాలను క్షుణ్ణంగా విచారించి నిర్ణయం తీసుకోవాలని సూచించారు. పోలింగ్ స్టేషన్ పరిధిలో ఉన్న దివ్యాంగ ఓటర్ల వివరాలు చిరునామాతో మ్యాప్ చేసి పెట్టుకోవాలని, ఎన్నికల సమయంలో వారి కోసం వాహనాలను ప్రత్యేకంగా ఏర్పాట్లు చేసేందుకు ఉపయోగపడతాయని కలెక్టర్ తెలిపారు. ఓటరు జాబితాలో డూప్లికేట్ ఓట్లు, లాజికల్ ఎర్రర్స్ డెమోగ్రాఫిక్స్ ఎర్రర్ పూర్తిస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సదానందం, బూత్ లెవెల్ అధికారులు పాల్గొన్నారు.

# జగిత్యాల జిల్లా మేదర సంఘం అధ్యక్షునిగా ఇందూరి గంగాధర్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

రాష్ట్రవ్యాప్తంగా మహేంద్ర మేదర కుల ఎన్నికల్లో భాగంగా ఆదివారం జగిత్యాల ఎస్వీఎల్ఆర్ గార్డెన్స్‌లో జగిత్యాల మహేంద్ర మేదర సంఘం ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో భాగంగా రాష్ట్ర ఎన్నికల ప్రతినిధులుగా వీరస్వామి మేదర వేణుగోపాల్ వ్యవహరించగా జగిత్యాల జిల్లాలోని 18 మండలాల నుండి మహేంద్ర మేదర కుల బంధువులు ఎన్నికల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులుగా రాయికల్ పట్టణానికి చెందిన ఇందూరు గంగాధర్ ఏకగ్రీవంగా ఎన్నిక కాగా, ప్రధాన కార్యదర్శిగా ధర్మపురి మండలం నేరెళ్ల గ్రామానికి చెందిన షేర్ల రాజేశం, కోశాధికారిగా జగిత్యాల పట్టణానికి



చెందిన గైని శ్రవణ్‌కుమార్, ప్రచార కార్యదర్శిగా కోరుట్ల పట్టణానికి చెందిన మొలుమూరి రాజమురళి ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి జగిత్యాల పట్టణ అధ్యక్షులుగా జగిత్యాల మేదర సంఘ అధ్యక్షులు చింతల గంగాధర్ వ్యవహరించగా ఇందులో ప్రధాన కార్యదర్శి పోతుకృష్ణ, కోశాధికారి వేముల వంశీకృష్ణ, వేముల సునీల్, పిల్లి కిషన్, చింత రమేష్, అంబర్‌పేట ఎంపిటిసి వేముల గంగరాజు, ఉద్యోగ సంఘం నాయకులు వేముల నర్సింగం తదితరులు పాల్గొన్నారు. అనంతరం విజేతలు మాట్లాడుతూ కులం అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తామని, కుల సభ్యులకు అందరిని సమిష్టిగా కలుపుకొని ముందుకు సాగుతారని ఈ సందర్భంగా అధ్యక్షుడు గంగాధర్ తెలిపారు.

## ద్విచక్రవాహనాన్ని ట్రాక్టర్ ఢీకొని యువకుడు మృతి

ప్రభాతవార్త,గంగాధర..



గంగాధర మండలం లింగంపల్లి గ్రామానికి చెందిన మాడిశెట్టి మహిపాల్(24)తండ్రి రాజేశం ద్విచక్రవాహనంపై వెళ్తుండగా ట్రాక్టర్ డీకొనడంతో మృతి చెందిన సంఘటన జరిగింది. కుటుంబ సభ్యులు పోలీస్‌స్టేషన్‌లో పోలీసులకు ఇచ్చిన పిర్యాదు మేరకు మండలంలోని లింగంపల్లి గ్రామానికి చెందిన మాడిశెట్టి మహిపా ల్ శనివారం పల్సర్ ద్విచక్రవాహనంఎపి15ఎడబ్ల్యూ 8484 గల వాహనంపై హర్వేస్టర్ సమానుకోసం గోపాల్‌రావుపేట వెళ్ళి సామాను తీసుకు వస్తుండగా సర్వారెడ్డిపల్లి గ్రామ శివారులో ఎదురుగా వస్తున్న ఐచ్చర్ ట్రాక్టర్ ఎపి36వి1650 అతి వేగంగా డీకొన్నట్లు తెలిపారు. ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం మరణించిట్లు తెలిపారు. కటుంబ సభ్యులు మాడిసెట్టి అనిల్ ఇచ్చిన పిర్యాదుమేరకు కేసు నమోదు చేసిట్లు ఎస్సై తెలిపారు.

## బ్లాంకెట్స్ పంపిణీ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి ఎలైట్ ఆధ్వర్యంలో 320జి గవర్నర్ లయన్ రిక్కల నారాయణ రెడ్డి జన్మదినం సందర్భంగా దాతల ఆర్థిక సమాయంతో పెద్దపల్లిలోని రెసిడెన్షిల్ బ్రిడ్జీ స్కూల్‌లోని 30 మంది విద్యార్థులకు బ్లాంకెట్స్‌ను ఆదివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రెక్కల నారాయణ రెడ్డి, బండ బాబురావు, ఆర్‌సి జైపాల్ రెడ్డి, జెడ్‌సి కంకటి శ్రీనివాస్, వేల్పూరి సంపత్ రావు, బండ లింగారావు, అల్లంకి శ్రీనివాస్, వంగల వెంకట నారాయణ, తడుపునూరి శ్రీనివాస్, అశోక్ కుమార్, వంశీ, రాజు, బత్తుల రమేష్, సయ్యద్ అతిఫ్, పెద్దపల్లి శ్రావణ్, పులి రాజు, శ్రీనివాస్ తదితరులున్నారు.

## కర్ర లారీ బోల్తా

పాలకుర్తి, ప్రభాతవార్త.

ఆంధ్రప్రదేశ్ నందిగామ నుంచి పేపర్ తయారి ఉపయోగించే సుబాబుల్ కర్ర లోడు లారీ బసంతనగర్ పోలీస్‌కు ఎదురుగా రాజీవ్ రహదారిపై ఆదివారం బోల్తా పడింది. డ్రైవర్ చాకచక్యంగా డివైడర్‌ను ఎక్కించడంతో పెను ప్రమాదం తప్పింది. నిత్యం వందలాది వాహనాలతో రద్దీగా ఉండే రాజీవ్ రహదారిపై లారీ బ్రేకులు పని చేయకపోవడంతో డ్రైవర్ సమయ స్పూర్తిని ఉపయోగించి డివైడర్ ఎక్కించడంతో వేగం తగ్గి లారీ బోల్తా పడింది. బసంతనగర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## గాయత్రి విద్యానికేతన్‌లో గ్రాండ్ పేరెంట్స్ డే

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.




పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్‌లో గ్రాండ్ పేరెంట్స్ డేను ఆదివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు తమ అమ్మమ్మ, నానమ్మ, తాతయ్యలతో విచ్చేసి ఆనందంగా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం గాయత్రి విద్యానికేతన్ సంస్థ చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్, కరస్పాండెంట్ రజనీ దేవీలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, రజీయుద్దిన్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## తెలంగాణలో రాజన్న రాజ్యం మళ్లీ తీసుకువస్తాం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

తెలంగాణలో రాజన్న రాజ్యం మళ్లీ తీసుకువస్తామని వైఎస్ఆర్ టిపి యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు పలకల చంద్రారెడ్డి తెలిపారు. ఆదివారం పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వ అవినీతి, అక్రమాలను ఎండగడుతూ వైఎస్ఆర్‌టిపి తెలంగాణ అధినేయిత్రి శర్మిల చేపట్టిన ప్రజా ప్రస్థాన పాదయాత్ర 3500 కిలోమీటర్లు పూర్తి చేసుకుందని తెలిపారు. ప్రజలు శర్మిలమ్మ చేపట్టిన యాత్రకు బ్రహ్మరథం పడుతున్నారని ఆనందం వ్యక్తం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో నాయకులు గుర్రాల మల్లేష్ యాదవ్, చ్చికుర్తి శంకర్, అడప రాజేందర్, గర్రెపల్లి రమేష్, గుర్రాల లత యాదవ్ తదితరులున్నారు.

## లబ్ధిదారునికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేసిన గెల్లు శ్రీనివాస్ యాదవ్

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఆదర్శనగర్‌కి చెందిన ఎండి. సాజిదా పర్వీన్‌కి సిఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 50వేల రూపాయల సిఎంఆర్‌ఎఫ్ చెక్కును జమ్మికుంట పార్టీ క్యాంపు కార్యాలయంలో టిఆర్ఎస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ గెల్లు శ్రీనివాస్ యాదవ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మేటి సమ్మిరెడ్డి, కనుమల్ల గణపతి, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ టంగుటూరి రాజ్ కుమార్, టిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు గుల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## ఛత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటుకు భూమిపూజ చేసిన సునిల్‌రెడ్డి

మంథని - ప్రభాతవార్త



హిందువులకు పోరాట యోదుడు మొగల్, బ్రిటిష్ సామ్రాజాన్ని ఎదిరించిన ధీశాలి చత్రపతి శివాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేయటానికి గాను ఆదివారం మంథనిలో బిజెపి రాష్ట్ర నాయకుడు చందుపట్ల సునిల్‌రెడ్డి భూమి పూజ నిర వ్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథనిలో చత్రపతి శివాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేయటానికి గాను భూమి పూజ చేయటం సంతోషంగా ఉందని ఫిబ్రవరి 19న చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా విగ్రహాప్రతిష్ట చేయనున్నట్లు ఆయన తెలిపారు. మంథని ప్రాంతంలో శివాజీ విగ్రహం లేకపోవటం పెద్దలోటుగా ఉండేది దానిని త్వరలోనే భర్తీ చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఎడ్ల సదాశివ్, నాంపల్లి రమేశ్, భోగోజు శ్రీనివాస్, పోతరవేన క్రాంతికుమార్, రాజేందర్, బూడిద రాజు, రేపాక శంకర్, కేశం రమేశ్, ఆరెంద కృష్ణ, కాసర్ల సూర్య, శైలేటి బాపు, లక్ష్మినారాయణ, పార్వతివిష్ణు, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీధర్‌బాబు మాజీ వ్యక్తిగత సహాయకుడు బాపు మృతి

మంథని - ప్రభాతవార్త



మాజీ మంత్రి ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు మాజీ వ్యక్తిగత సహాయకుడు సిరిపురం లచ్చన్న ఆదివారం ఆనారోగ్యంతో హైదరాబాద్‌లో మృతిచెందాడు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు తన సంతాపం వ్యక్తం చేయటంతో పాటు తనతండ్రి దివంగత స్పీకర్ శ్రీపాదరావు వద్ద తన వద్ద వ్యక్తిగత సహాయకునిగా పనిచేసిన బాపు మరణం చాలా భాదా కరమన్నారు. బాపు మంచితనం మరువ లేనివన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని అదేవిధంగా వారి కుటుంబ సభు ్యలకు ప్రగాడ సానుభూతిని ఆయన వ్యక్తం చేశారు.

## శాస్త్రవేత్తలుగా తయారవ్వాలి

### జెవివి రాష్ట్ర ఉపాధ్యాక్షుడు వరప్రసాద్

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



విద్యార్థులు ఉన్నత ఆలోచనలతో చదువులో రాణించాలని, శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యాక్షుడు వరప్రసాద్ అన్నారు. ఆదివారం రోజున జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కేంద్రంలోని నలంద డిగ్రీ కళాశాలలో నిర్వహించిన చెకుముకి సాయిటాలెంట్ టెస్ట్ పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన ఆయన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. భారతదేశం విద్యాస్థాయిలో 70.4% మాత్రమే ఉంది. అక్షరాస్యత శాతం పెంచాలంటే ప్రభుత్వాలు అధిక శాతం నిధులు కేటాయించి ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. మండల స్థాయిలో మొదటి స్థానం వచ్చిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు తులసి ఆగమయ్య, అధ్యక్షుడు మార్గం రాజేంద్రప్రసాద్, పూర్వ అధ్యక్షుడు బాస రాములు, జిల్లా బాధ్యులు చౌడరపు రాంప్రసాద్, ఆడువాల రవి, గుంటుక సురేష్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అల్లీపూర్ మండల ఏర్పాటుపై సీయం ప్రకటన చేయాలి

**రాయికల్, ప్రభాతవార్త**

అల్లీపూర్ గ్రామాన్ని నూతనంగా మండలంగా ఏర్పాటు చేయాలని హైకోర్టు న్యాయవాది కూర్మాచలం ఉమామహేష్ డిమాండ్ చేశారు. ఆదివారం మీడియా ప్రతినిధులతో ఉమమహేష్ మాట్లాడుతూ త్వరలో కేసీఆర్ తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పర్యటన జగిత్యాల జిల్లాలో ఉన్నందున ప్రజల అభీష్టాన్ని పరిగణలోకి తీసుకొని రాయికల్ మండలంలోని అల్లీపూర్ గ్రామాన్ని నూతనంగా మండలంగా ప్రకటించాలని కోరారు. గత కొద్ది సంవత్సరాలుగా అల్లీపూర్ మండల ఏర్పాటుపై ప్రజలు చేస్తున్న ఉద్యమాన్ని గుర్తు చేశామన్నారు. సుమారు 10గ్రామ పంచాయితీలు అల్లీపూర్ గ్రామాన్ని నూతనంగా మండలంగా ఏర్పాటు చేయటానికి అంగీకరించి తీర్మాణం చేసిన విషయం పాలకులు గుర్తించాలన్నారు.



పరిపాలన సౌలభ్యం దృష్ట్యా అల్లీపూర్ గ్రామాన్ని నూతన మండలంగా ఏర్పాటు చేసినట్లయితే ప్రజలకు ఉపయో గకరంగా ఉంటుం దన్నారు. సీయం కేసీఆర్‌పై పూర్తి నమ్మకం ఉన్నదని అల్లీపూర్ నూతన మండల ఏర్పాటుపై సానుకూల ప్రకటన వస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నామన్నారు.

## సీయం సహాయ నిధి చెక్కు అందజేత

**కథలాపూర్, ప్రభాతవార్త**



మండలంలోని బొమ్మెన గ్రామానికి చెందిన కట్కూరి దేవయ్యకు రూ. 49వేల ముఖ్యమంత్రి సహాయ నిధి కింద చెక్కు మంజూరీ కాగా రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ చైర్మెన్ లోక బాపురెడ్డి ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే రమేష్‌బాబు కృషితో సీయం సహాయనిధి చెక్కు మంజూరైందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నాగం భూమయ్య, మార్కెట్ కమిటీ చైర్మెన్ వర్ధినేని నాగేశ్వర్‌రావు, ఎంపీటీసీ కొండా ఆంజనేయులు, ఎఎంసీ డైరెక్టర్ పొన్నం వసంతనరేందర్, టీఆర్‌ఎస్వీ మండలాధ్యక్షుడు చెక్కపల్లి రాజ్‌కుమార్, మండల ఓసీ సెల్ అధ్యక్షులు రొక్కం హరీష్‌రెడ్డి, గంగారెడ్డి, గంగరాజం, వినోద్‌రావు, కిరణ్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతును మోసగించిన సీడ్ డీలర్‌పై కేసు నమోదు

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండలం హిమ్మత్ నగర్ గ్రామానికి చెందిన దాసరి కొమురయ్య అనే రైతుకు అదే గ్రామానికి చెందిన నూజీవీడ్ సీడ్స్ ఆర్గనైజర్ మారం రాజిరెడ్డి నూజీవీడు సీడ్స్ వేస్తే అధిక లాభాలు వస్తాయని నమ్మించి సీడ్ ఇచ్చి వచ్చిన 4 లక్షల విలువ గల ధాన్యాన్ని కొనుగోలు చేసి డబ్బులు ఇవ్వకుండా సంవత్సరం నుండి ఇబ్బందులకు గురి చేస్తూనందున బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ శేఖర్ రెడ్డి ఆదివారం తెలిపారు.

**– రైతులను మోసగిస్తే కఠిన చర్యలు : ఎస్‌ఐ**

సీడ్స్ ఆర్గనైజర్లు, దళారులు రైతులను మోసగించినట్లైయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఓటర్ నమోదు కేంద్రాలను పరిశీలించిన ఆర్‌డివో

**వీణవంక, ప్రభాత వార్త:**



18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులు ఓటర్‌గా నమోదు చేసుకునేందుకు ఎన్నికల కమీషనర్ ఆదేశానుసారం ప్రత్యేక ఓటర్ నమోదుకు చివరి రోజైన ఆదివారం మండలంలోని పోలింగ్ బూత్‌లలో బూత్ స్థాయి అధికారులు 18 సంవత్సరాలు నిండిన వారి దరఖాస్తులు చేసుకున్నారు. కాగా మండలంలోని నర్సింగాపూర్, వీణవంక బూత్ కేంద్రాల్లో నమోదు చేసుకున్న వాటిని హుజురాబాద్ హారిసింగ్ పరిశీలించారు. వారి వెంట తహశీల్దార్ రాజయ్య, డిప్యూటి తహశీల్దార్ శ్రీనివాస్, రెవెన్యూ పరిశీలకులు ప్రవీణ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్‌టీపీ ఆధ్వర్యంలో సంబురాలు

**మేడిపల్లి, ప్రభాతవార్త**



వైఎస్సార్‌టీపీ అధ్యక్షురాలు వైస్ షర్మీల ప్రజాప్రస్థానం పాదయాత్రలో భాగంగా నర్సాపూర్ నియోజకవర్గంలో 3500కిలో మీటరు పాదయాత్ర పూర్తి చేసుకున్న సందర్భంగా మండల కేంద్రంలో స్థానిక వరి కొనుగోలుకేంద్రంలో రైతులతో కేక్‌కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు చెదలు సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజా ప్రస్థానం పాదయాత్రలో భాగంగా 222రోజులుగా 75నియోజకవర్గాల మీదుగా 208మండలాల్లో 1863గ్రామాల్లో పాదయాత్ర కొనసాగుతుందన్నారు. ప్రజా, రైతు, చేనేత కార్మికుల, నీళ్ల సమస్యలు, చెరుకు రైతు గురించి పోరాటం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు బద్దం వినయ్‌రెడ్డి, మండల నాయకులు మల్లారెడ్డి, రాకేష్, రాజు,రైతులు శంకర్‌రెడ్డి, రాజారెడ్డి, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## మేదరి సంఘం కరీంనగర్ జిల్లా నూతన అధ్యక్షునిగా మదిర రవీందర్ నియామకం

**జమ్మికుంట, ప్రభాత వార్త:**



కరీంనగర్ జిల్లా మేదరి సంఘం ఎన్నికలు సంఘ సభ్యుల సమక్షంలో ఆదివారం జిల్లా కేంద్రంలో జరగగా 125 ఓట్లకు గాను 77 ఓట్లతో జిల్లా అధ్యక్షునిగా జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలోకి చెందిన మదిరే రవీందర్ గెలుపొందారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా మేదరి సంఘం నూతన అధ్యక్షులు మదిరే రవీందర్ మాట్లాడుతూ... తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్షునిగా ఎన్నుకున్న కరీంనగర్ జిల్లాలోని అన్ని మండలాల మేదరి కులస్థులందరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా మేదరి కులస్థుల సంక్షేమానికి సమస్యలు పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

# కోరుట్ల వార్త

## వికలాంగుల రాష్ట్ర కన్వీనర్‌గా పొన్నం ప్రసాద్ గౌడ్

**కమాన్‌పూర్, ప్రభాతవార్త.**



తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి రాష్ట్ర కన్వీనర్‌గా పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్‌కు చెందిన పొన్నం ప్రసాద్ నియమితులయ్యారు. శనివారం రాష్ట్ర అధ్యక్షుడు గుత్తికొండ కిరణ్ కుమార్ చేతుల మీదుగా నియమాకపు పత్రాన్ని ఆయన అందుకున్నారు. నియమితులైన ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ ఆలోచన మేరకు పని చేస్తానని తెలిపారు. తనను నియమించినందుకు, సహకరిచినందుకు రాష్ట్ర అధ్యక్షుడు గుత్తి కొండ కిరణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి సందపట్ల శ్రీనివాస్, మెరుగు శివ రామక్రిష్ణకు ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు.

## నీటి సరఫరాకు అంతరాయం

**కోరుట్ల, ప్రభాతవార్త**



పట్టణంలోని నందీచౌరస్తా వద్ద మిషన్ భగీరథ మొయిన్ పైప్‌లైన్ పగిలిందని, ఈ సమస్యతో పట్టణంలోని పలు ఏర్పాటు ఏరియాల్లో నీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందని పట్టణ ప్రజలు సహకరించాలని మున్సిపల్ కమీషనర్ ఎండి. అయాజ్ అన్నారు. స్థానిక చిన్న తోటవాడ, పెద్దగుడి ఏరియా, ఆదర్శనగర్, తిలక్‌రోడ్, గాంధీరోడ్, సుభాష్‌నగర్, శ్రీనివాస్‌రోడ్, సంతోషిమాత వీధి, ఇందరారోడ్, ప్రసాద్ సెలక్షన్‌రోడ్, టీచర్ క్లబ్ రోడ్, లత కంటి ఆస్పత్రి ఏరియా, ఎల్‌ఐసీ కాలనీ, ప్రభాకర్ ఆస్పత్రి, శికారి పెట్రోల్ బంక్, శాంతిరోడ్, మొయిన్‌పుర సాయిరాంపుర కాలనీల్లో 27, 28తేదీల్లో మిషన్ భగీరథ నీరు సరఫరా నిలిపివేస్తున్నామన్నారు.

## టీయూడబ్ల్యూజే ఐజేయూ నూతన కార్యవర్గం ఎన్నిక

**మేడిపల్లి, ప్రభాతవార్త**



మండల కేంద్రంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించి టీయూడబ్ల్యూజే ఐజేయూ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరిలో అధ్యక్షులుగా తిరుకోవెల శ్యాంసుందర్, ప్రధాన కార్యదర్శిగా రాచర్ల తిరుపతి, ఉపాధ్యక్షులుగా గర్రెపెల్లి రవీందర్, సహా కార్యదర్శిగా విజయ్, సతీష్, కోశాధికారిగా బక్కూరి నరేష్, కార్యవర్గ సభ్యులుగా అంగడి ఆనందం, మానకేల కిషోర్, ఆర్మూరి గంగాధర్, గౌరవ సలహాదారులుగా మేనేని చంద్రప్రకాష్‌రావు, మహ్మద్ అభీల్‌లు అనీల్‌లు ఎన్నికయ్యారు.

## రూరల్ స్పోర్ట్స్ మీట్‌లో ముంజంపల్లి విద్యార్థుల ప్రతిభ

**పాలకుర్తి, ప్రభాతవార్త.**

ఎన్టీపీసీలో గత రెండు రోజుల నుంచి జరుగుతున్న రూరల్ స్పోర్ట్స్ మీట్‌లో పాలకుర్తి మండలానికి చెందిన ముంజంపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పలు విభాగాల్లో ప్రతిభను కనబరిచి అందరి ప్రశంసలు అందుకున్నారు. మారుమూల ప్రాంతమైన ముంజంపల్లి నుంచి పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు స్పోర్ట్స్ మీట్‌లో పాల్గొని తమ ప్రతిభ కనబరిచి అటు పాఠశాలకు, ఇటు మండలానికి గుర్తింపు తీసుకు రావడం పట్ల పాఠశాల యాజమాన్యం సర్పంచ్ పల్లె అశోక్, ఎంపిపి వ్యాళ్ల అనసూయ రాంరెడ్డి, డిఈవో మాధవి హర్షం వ్యక్తం చేశారు. పాఠశాలకు చెందిన మల్యాల సాయి క్రిష్ణ, దాసరి సంజయ్, వంగ సాయి తేజ, పన్నాల



అభిషేక్ 400 మీటర్ల పరుగు పందెంలో మొదటి స్థానంలో నిలిచి పథకాలు సాధించారు. వీరికి పలు పథకాలతోపాటు ప్రోత్సాహక బహుమతులు కూడా ఎన్టీపీసీ యాజమాన్యం అందజేసింది. పాఠశాలకు చెందిన విద్యార్థుల రాణింపు పట్ల హెడ్ మాస్టర్ శ్రీనివాస్ వారిని ప్రశంసించారు.

జగిత్యాల వార్త

# ఉపాధ్యాయుల పదోన్నతులు చేపట్టాలి

**ఉపాధ్యాయ నియామకాలు వెంటనే చేపట్టాలి**
**పాత పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టాలి**
**ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**
**మన ఊరు-మన బడి ద్వారా అభివృద్ధి చేస్తున్నాం**
**పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం**
**జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్**

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



ఉపాధ్యాయులు బదిలీలు,పదోన్నతుల వెంటనే చేపట్టాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం జగిత్యాల జిల్లా కేంద్రంలో ఎస్టీయు సంఘం (రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఆవిర్భవించి) 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జగిత్యాల జిల్లా శాఖ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు బైరం హరికిరణ్,హరికిరణ్,మచ్చ శంకర్ ఆధ్వర్యంలో వజ్రోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి అతిథిలుగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల పదోన్నతులు కేవలం ఉపాధ్యాయులకు మాత్రమే లాభం కాదని మొత్తం పాఠశాల విద్యారంగంలో ఖాళీగా ఉన్న డిప్యూటీఇవో, పిజీహెచ్‌ఎంలు, స్కూల్ అసిస్టెంట్ పోస్టులు, భర్తీ అయి పర్యవేక్షణ పెరిగి పాఠశాల బలోపేతం అవుతాయని అన్నారు. రాష్ట్రం ఆవిర్భవించిన నాటి నుంచి పూర్తి స్థాయిలో ఒక్క ఉపాధ్యాయ నియామకం కూడా చేపట్టలేదన్నారు. అనంతరం జడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల జెడ్పి జిపిఎఫ్ లావాదేవిలన్నీ ఇక నుండి జగిత్యాల కేంద్రంగానే నిర్వహించేందుకు అన్ని ఏర్పాటు చేశామని కొన్ని రోజుల్లోనే కార్యాలయాన్ని ప్రారం భిస్తామని హామీ ఇచ్చారు. విధ్యారంగ,ఉపాధ్యాయ సంక్షేమం కోసం 75 సంవత్సరాలుగా సంఘం సేవలందించడం గొప్ప విషయమని అభినందించారు. రాష్ట్ర అధ్యక్షులు జి.సదానందం గౌడ్ మాట్లాడుతూ సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని,స్థానికతకి ప్రధాన్యత ఇస్తూ సవరణ చేయాలని డిమాండ్ చేశారు మున్సిపల్ చైర్‌పర్సన్ భోగ శ్రావణి ప్రవీణ్ మాట్లాడుతూ మన ఊరు-మన బడి ద్వారా అన్ని పాఠశాలల కనీస వసతులు అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్థిక కార్యదర్శి మేకల ప్రవీణ్,రాష్ట్ర భాధ్యులు భూమయ్య, రాజన్న, తిరుపతిరెడ్డి,రవి,జిల్లా బాధ్యులు, వివిధ మండల శాఖల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమ కళాకారుల డివిజన్ అధ్యక్షులుగా ఏట రవి

*ముత్తారం, ప్రభాతవార్త.*



మంథని డివిజన్ తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం డివిజన్ అధ్యక్షులుగా ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన ఏట రవి ఎన్నికయ్యారు. ఆదివారం మంథని డివిజన్ స్థాయి సమావేశం నిర్వహించి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోగా అధ్యక్షునిగా చెందిన ఏట రవి ఎన్నికయ్యారు. అదేవిధంగా ఉపాధ్యక్షులుగా దాసరి రామస్వామి, గోస్కుల రమేష్, వడ్లకొండ రవి కుమార్, వర్మ, ప్రధాన కార్యదర్శిగా దుబాసి శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా పులిపాక బాలయ్య, పొనగంటి రాజనర్సు, చిట్యాల యాకుబ్, కోశాధికారిగా చిలుక సమ్మయ్య, ప్రచార కార్యదర్శులుగా ఐతోజు రాజు, గోరింకల సురేష్, పులిపాక దేవా, ఆరెపల్లి నాగరాజు, బోయిన తిరుపతిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీని జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ ప్రత్యేకంగా అభినందించారు.

## మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి తోటి విద్యార్థుల ఆర్థిక సహాయం

*కమాన్‌పూర్, ప్రభాతవార్త.*



గోదావరిఖనికి చెందిన ఇరుగురాల రమేష్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా, కమాన్‌పూర్ జడ్పిహెచ్‌ఎస్ స్కూల్‌లో 1988-89బ్యాచ్‌లో ఆయనతోపాటు చదువుకున్న తోటి విద్యార్థులు ఆదివారం 10వేల రూపాయల ఆర్థిక సహాయం, 50కిలోల బియ్యాన్ని అందజేశారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్త పరిచారు. కార్యక్రమంలో శ్రీనివాస రావు, శ్రీనాథ్, సురేందర్ రెడ్డి, కిషన్, లతీఫ్, పేసరు స్వామి, అశోక్, ముక్తేశ్వర్, ఉమా మహేశ్వర్ తదితరులున్నారు.

## మోస్ట్ పాపులర్ వైశ్య ఉమెన్‌గా జగిత్యాల వైద్యురాలు

*జగిత్యాల,ప్రభాతవార్త :*



జగిత్యాల పట్టణంలోని భారతి హాస్పిటల్ స్త్రీల వైద్య నిపుణులు డా.రాచకొండ నాగరత్న ప్రొఫెషనల్ ఆఫ్ ది ఇయర్ 2022 తో పాటు మోస్ట్ పాపులర్ వైశ్య ఉమెన్ టాప్ 4గా ఎంపికయ్యారు. ఈ మేరకు హైదరాబాద్ ఫిల్మ్ నగర్‌లోని జెఆర్‌సి కన్వెన్షన్‌లో తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌజింగ్ కార్పొరేషన్ చైర్మన్ కొల్లేటి దామోదర్ గుప్తా చేతుల మీదుగా ఆదివారం ఈ అవార్డులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్ ఇమ్మాడి శివకుమార్,నిజామాబాద్ ఎంఎల్‌ఏ బిగాల గణేష్ గుప్తా,తెలంగాణ రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్,ఇతర కమిటీ సభ్యులు,మిత్రబృందం,భారతి హాస్పిటల్ సిబ్బంది వారి బంధువులు పాల్గొన్నారు. కాగా జగిత్యాలకు చెందిన కళాశ్రీ అధినేత గుండేటి రాజు అవార్డులు పొందిన వైద్యురాలు నాగరత్నకు శుభాకాంక్షలు తెలిపారు.

## వృద్ధాశ్రమానికి రూ.22 వేలు విరాళం

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*




జగిత్యాల జిల్లా కేంద్రంలోని గుట్ట రాజేశ్వర స్వామి ఆలయం గుట్ట ప్రక్కన,శివనగర్ కాలనీలో ఉన్న "శివ గాయత్రి అనాథ వృద్ధాశ్రమము" నకు జగిత్యాల పట్టణానికి చెందిన అడ్లగుట్ట రఘు (వ్యాపారి),వారి కూతురు ప్రసన్న నూతన ఉద్యోగ నియామకం సందర్భంగా రూ.12 వేలు విలువగల దుస్తులను శుభ్రపరుచు వాషింగ్ మెషీన్ మెట్‌పల్లి పట్టణానికి చెందిన మహాజన వెంకటేశ్వర్లు(వ్యాపారి) వారి తండ్రి కీశే॥లచ్చయ్య(కొండపూర్) గారి స్వారకార్థం రూ.5 వేలు విలువగల బియ్యం,జగిత్యాల పట్టణానికి చెందిన రాచర్ల చిన్నలింగయ్య-లక్ష్మిబాయి వారి కుమారుడు కీశే॥ సంజీవ్ గారి స్మారకార్థం రూ.5 వేలు విలువగల కుర్చీలు ఆశ్రమ నిర్వహకులు సూరజ్ శివ్‌శంకర్ గారికి అందించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వహకులు సూరజ్ శివ్‌శంకర్ అరుణ్,దినేశ్,బుచ్చిరెడ్డి,అల్లాడి కిష్టయ్య, చంద్రశేఖర్, నాగలక్ష్మి,రమాదేవి,అన్నపూర్ణ,కవిత,ఎనుగుర్తి ప్రసాద్ పాల్గొన్నారు.

## జనగణన ప్రకారం రిజర్వేషన్లు కేటాయించాలి

**- బిసి సంఘం నాయకులు మచ్చ రమేష్**

*చొప్పదండి ప్రభాతవార్త:*



ఇప్పటిదేశ జనాబా ప్రకారం బిసి ఎస్సీ, ఎస్టీ జనగణన జరిపించి పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టి బిసి ఎస్సీ ఎస్టీ జనగణన ప్రకారం రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలని మచ్చ రమేష్ కోరారు. గతంలో ఇడబ్ల్యూఎస్ 06 శాతం ఉన్నదాన్ని పదిశాతం రిజర్వేషన్‌ను ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం దానికి మేము స్వాగతిస్తూనే దేశ జనాభాలో 15% ఉన్న ఒసి వర్గాలకు 10% ఇచ్చినప్పుడు ఈ దేశ జనాబాలో 59% ఉన్న బిసిలకు 50% రిజర్వేషన్ 22% ఉన్న ఎస్సీలకు 20% రిజర్వేషన్ ఇవ్వాలనిడిమాండ్ చేశారు. దేశ జనాబా ప్రతిపాదికన గా బిసి ఎస్సీ ఎస్టీ

జనగణన తొందరగా చెపట్టకపోతే రాష్ట్రములో బిసి ఎస్సీ ఎస్టీ సంఘాలను ఏకం చేసి ధర్నాలు రాస్తారోకోలు చేస్తామని ఎంపీలను అడ్డుకుంటామని ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అందరం సమిష్టిగా కేంద్ర ప్రభుత్వంపై పోరాడుతామని తెలంగాణ రాష్ట్ర బిసి ఎస్సీ ఎస్టీ జనగణన సాధన కమిటి చైర్మెన్ మచ్చ రమేష్ హెచ్చరించారు.

## తెలంగాణలో సుపరిపాలనే షర్మిల లక్ష్యం

**3500 కిలోమీటర్ల పాదయాత్ర పూర్తి**

**జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ**

*జగిత్యాల,ప్రభాతవార్త :*



తెలంగాణ ప్రజలకు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఇచ్చిన సుపరిపాలన తరహాలోనే పాలన అందించేందుకు వైఎస్ షర్మిల తెలంగాణలో పాదయాత్ర చేపట్టిందని వైఎస్సా ఎర్‌టి జగిత్యాల జిల్లా అధ్యక్షులు చెదల సత్యనారాయణ అన్నారు. తెలంగాణలో షర్మిల పాదయాత్ర 3500 కిలోమీటర్లు పూర్తయిన సందర్భంగా స్థానిక వైఎస్సార్ టి పార్టీ కార్యాలయంలో కేక్‌కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షులు సత్యనారయణ మాట్లాడుతూ తెలంగాణలో అవినీతి పాలన,కుటుంబ పాలన నడుస్తోందన్నారు. వైఎస్‌ఆర్ తరహాలోనే తెలంగాణలో పాలన అందించడం వైఎస్ షర్మిలల లక్ష్యమన్నారు. ఆ దిశలోనే ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి షర్మిల పాదయాత్ర చేస్తోందని ప్రజల వినతిపత్రాలను పరిశీలించి మేనిఫోస్టోలో పొందుపరుస్తామని సత్య నారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సా ఆర్ టిపార్టీ జగిత్యాల జిల్లా కోఆర్డినేటర్ కామునిగంగాధర్, అకిమ్,విక్రమ్‌రెడ్డి,పద్మ,సుమలతతోపాటు మహిళలు పాల్గొన్నారు.

## ధర్మపురి బిజెపి అసెంబ్లీ కన్వీనర్‌గా కస్తూరి సత్యం

*గొల్లపల్లి,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో కస్తూరి సత్యం శనివారం ధర్మపురి బిజెపి అసెంబ్లీ కన్వీనర్‌గా నియమితులయ్యారు. నూతనంగా ఎన్నికైన కస్తూరి సత్యంను జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ రావు శాలువాతో సత్కరించారు. తనపైన నమ్మకం ఉంచి నూతన బాధ్యతలు చేపట్టడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపిన కస్తూరి సత్యం. ఈ కార్యక్రమంలో బిజెపి మండల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మెటుపల్లి వార్త

# బిసిలకు 50-శాతం రిజర్వేషన్లు కల్పించాలి

**-బిసి జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది లింబాద్రి**

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :

జనాభా ప్రతిపాదిక ప్రకారం బిసిలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించాలని బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది పుప్పాల లింబాద్రి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ జనాభాలో 55శాతం ఉన్న కేవలం 27శాతం రిజర్వేషన్లు కల్పించడం ఎంతవరకు సమంజసం అని



ప్రశ్నించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు బిసిల పట్ల చిత్తశుద్ధి ఉంటే వెంటనే 50శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. బిఎస్పి రాష్ట్ర అధ్యక్షుడు డా. ఆర్ఎస్. ప్రవీణ్‌కుమార్ పిలుపు మేరకు జిల్లా వ్యాప్తంగా బిసిలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించాలని పెద్ద ఎత్తున అందోళన కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి బిసిలకు చెందిన యువకులు, మేధావులు పార్టీలకు అతీతంగా పాల్గొనాలని కోరారు. ఈకార్యక్రమంలో బిఎస్పి నాయకులు సామల్ల కళ్యాణ్, బత్తుల లక్ష్మణ్, కోల రాములు, గోరుమంతుల ప్రభాకర్, సూరజ్, తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ మెగా హెల్త్ క్యాంప్‌కు విశేష స్పందన

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని చైతన్యనగర్‌లోని వాసవి హైస్కూల్‌లో ఆదివారం క్లబ్ అధ్యక్షుడు కట్కం రాకేష్ ఆధ్వర్యంలో ఉచిత మెగా హెల్త్ క్యాంప్‌ను ఆదివారం నిర్వహించారు. ఇట్టి శిబిరంలో డా.ఆనంద్‌బాబు, డా.జంగిటి గంగాసాగర్, డా.విద్యాసాగర్‌రావు, డా.గంప శ్రీకాంత్, డా.గడ్డం రమేష్, డా.త్రిలోక్‌కుమార్, డా.మహేష్, డా.మెరుగు మణిందర్‌గౌడ్, డా.నిర్మలరెడ్డిలు వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మెగా హెల్త్ క్యాంప్, ఉచిత గుండె చికిత్స క్యాంప్‌ఉచిత కంటి శిబిరంలు ఏర్పాటు చేస్తామని, సేవా కార్యక్రమాల్లో లయన్స్‌క్లబ్ ముందుటందని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు ఇల్లెందుల శ్రీనివాస్, ఇందూరి రాకేష్, వడ్డేపల్లి శ్రీనివాస్, చెర్లపల్లి రాజేశ్వర్‌గౌడ్, గడ్డం శంకర్‌రెడ్డి, తుకారాం, నాంపల్లి శ్రీనివాస్, మహాజన్ శివకుమార్, దొంతుల రాజ్‌కుమార్, పవన్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మెట్‌పల్లిలో మహిళా డిగ్రీ కళాశాల ?

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



హైదరాబాద్‌లో తన నివాసంలో కావ్యనాగరాజ్ ఆధ్వర్యంలో రూపొందించిన పోస్టర్, కరపత్రంను రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పౌరులందరూ మరి ముఖ్యంగా విద్యార్థులు, యువత మన రాజ్యాంగ లక్ష్యాలు-ఉద్దేశ్యాలు ఖచ్చితంగా తెలుసుకోవాలని, నిత్య జీవితంలో వాటిని ఆచరించాలని, దేశ భవిష్యత్ యువత చేతుల్లో ఉందని అలాంటి యువత పెడదారి పట్టకుండా ఉన్నత లక్ష్యాలను ఏర్పరుచుకుని రాజ్యాంగంపై, చట్టాలపై అవగాహన కల్గి ఉండాలని పిలుపునిచ్చారు. ఇలాంటి చైతన్య కార యక్రమాలు నిర్వహిస్తున్నందుకుగాను, సుఖీభవ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకుడు కావ్య నాగరాజ్‌ను సంస్థ సభ్యులను మంత్రి అభినందిస్తూ, ముందుందు సుఖీభవ సంస్థ నిర్వహించే కార్యక్రమాలకు తనవంతు సహకారం తప్పక ఉంటుందని హామీఇచ్చారు. అలాగే రాష్ట్రంలో బిసి గురుకుల పాఠశాలల సమస్యలపైన, మెట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుపై వినతి పత్రంను మంత్రికి సమర్పించిగా...స్పందించిన మంత్రి బిసి గురుకుల సమస్యల పరిష్కారానికి, మహిళా కళాశాల ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్, మౌనిక, పుష్ప, దాసరి సురేష్, క్రాంతి కుమార్, సూర్య కిరణ్, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో వరిధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మండలంలోని పాతదాంరాజ్ పల్లి, వాల్గొండ గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆదివారం తహసీల్దార్ రవీంధర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల్లోని సంబంధిత రికార్డులను పరిశీలించడంతో పాటు, తూకం వేసిన వరిధాన్యం బస్తాలను రైస్ మిల్లుకు పంపించాలని నిర్వహకులకు సూచించారు. ఆయన వెంట సిఈఒ భూమేష్, ఆధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## జీవోకు అనుకూలంగా ట్రేడ్ ఫీజులు వసూలు చేయాలి

సుల్తానాబాద్,ప్రభాతవార్త :



తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన, మున్సిపల్ యాక్ట్ జీవో 147కు అనుకూలంగా మున్సిపల్ ట్రేడ్ లూసెన్స్ ఫీజులు వసూలు చేయాలని మాజీ ఎమ్మెల్యే విజయరమణారావు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆదివారం స్థానిక ఫంక్షన్ హాల్ లో వర్తక, వాణిజ్య వ్యాపారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ పెద్దపల్లి వ్యాపారులు, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కలిసికట్టుగా పోరాటం చేయడంతో దిగి వచ్చిన ఎమ్మెల్యే దాసరి వ్యాపారులను పిలిచి ట్రేడ్ లైసెన్స్ ఫీజులు మున్సిపల్ యాక్ట్ ప్రకారం వసూలు చేయిస్తానని హామీ ఇచ్చారని కానీ సుల్తానాబాద్ లో మాత్రం ట్రేడ్ లైసెన్స్ ఫీజులు తగ్గించకపోవడం బాధాకరమని సుల్తానాబాద్ వ్యాపారులు కలిసికట్టుగా ఉండి ట్రేడ్ లైసెన్స్ ఫీజులు తగ్గించేవరకు చెల్లించవద్దని అన్నారు. ఈ సదర్భంగా పలువురు వ్యాపారులు మాట్లాడుతూ మున్సిపల్ సిబ్బంది తమను బలవంతంగా బెదిరింపులకు గురిచేసి లైసెన్స్ ఫీజులు కట్టించుకుంటున్నారని కట్టక పోతే తమ దుకాణ షెట్టర్లకు తాళాలు సైతం వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మినుపాల ప్రకాష్‌రావు, ఊట్ల వరప్రసాద్, వేగోళం అబ్బయ్య, కుమార్ కిషోర్,ఎండి రఫీక్, రాజయ్య, చింతల రాజు, తదితరలు పాల్గొన్నారు.

## తెలంగాణలో బీజేపీ బలంగా ఏర్పడింది

సుల్తానాబాద్,ప్రభాతవార్త :




తెలంగాణలో బీజేపీ పార్టీ బలంగా ఏర్పడిందని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే బీజేపీ సీనియర్ నాయకులు గుజ్జుల రామకృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలో ఏర్పాటు చేసిన పెద్దపల్లి నియోజకవర్గ ముఖ్యుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ పార్టీని ఎదుర్కొనేందుకు బీజేపీ ఒక్కటే ముందుకు పోతుందని ప్రతి కార్యకర్త ఒక సైనికునీలా పనిచేసి రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పెద్దపల్లిలో బీజేపీ జెండాను ఎగరవేయాలని కార్యకర్తలకు సూచించారు. గ్రామస్థాయి నుండి బూత్ స్థాయి నుండి కమిటీలు వేసుకొని ముందుకు సాగుతూ పనిచేయాలన్నారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం మంచి స్థానంలో ఉందని ప్రపంచ దేశాలు సైతం భారతదేశం వైపు చూస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలో ని అన్ని మండలాల అధ్యక్ష కార్యదర్శులు, మున్సిపల్ నాయకులు, బీజేపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యాన్ని నాణ్యత ప్రకారం కోనుగోలు చేయాలి

**జగిత్యాల జిల్లా డిఆర్‌డివో వినోద్**

పెగడపల్లి - ప్రభాతవార్త :



వరి ధాన్యాన్ని నాణ్యత ప్రకారం కోనుగోలు చేయాలని జగిత్యాల జిల్లా డిఆర్‌డివో వినోద్ అన్నారు. మండలంలోని మ్యాకవెంకయ్యపల్లి, బతికపల్లి, రాములపల్లి, పెగడపల్లి గ్రామాలలో ఆదివారం వరి ధాన్యం కోనుగోలు కేంద్రాలను, క్రీడా ప్రాంగణాలు, ఓటరు నమోదు పోలిగ్ కేంద్రాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ క్రిష్ణ చైతన్య, ఆయా గ్రామాల సర్పంచ్‌లు ఇనుగండ్ల లక్ష్మీ మోహన్ రెడ్డి, తాటిపర్తి శోభరాణి, తోట గంగభవాణి శ్రీనివాస్, మేరుగు శ్రీనివాస్ ఆర్ఐ శ్రీనివాస్, ఎపివో వేణు, ఎపీయం సమత పాల్గొన్నారు.

## వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యవర్గం ఎన్నిక

సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త :



రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్ష కార్యవర్గం ఎను కున్నారు. జిల్లా 2వ మహా సభలు శివనగర్‌లో జరిగిన మహాసభలలో అధ్యక్షుడిగా చిలుక బాబు, ప్రధాన కార్యదర్శి గన్నేరం నర్సయ్య, ఉపాధ్యక్షుడు మోహన్, రాజు, కార్యవర్గ సభ్యులు వేణు, రవి, శ్రీనివాస్, శ్రీధర్, ఎకగ్రీవంగా ఎనుకున్నరు.పలువురు నాయకులు అభినందించారు.

## వేములవాడలో పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

వేములవాడ, ప్రభాతవార్త :

వేములవాడ పట్టణంలోని ఆదర్శ పాఠశాలలో 2011-12 సంవత్సరంలో పదవతరగతి విద్యను పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం అపూర్వ సమ్మేళనం నిర్వహించారు. తిప్పాపూర్‌లోని ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గత స్మృతులను నెమరువేసుకున్నారు. తమ తోటి స్నేహితులతో గడిపిన క్షణాలను, గురువులు నేర్పిన పాఠాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం తమకు




విద్యను నేర్పిన గురువులతో పాటు పాఠశాల కరస్పాండెంట్ రంగనాయకుల శైలజా శ్రీనివాస్‌లను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కర్, ధనరాజ్, ప్రదీప్, మహేష్, రాజు, వెంకటేష్, మహేష్, సంతోష్ పాల్గొన్నారు.

# టియుడబ్ల్యూజే (ఐజేయు) నూతన కార్యవర్గానికి సన్మానం

*కరీంనగర్ భగత్‌నగర్,ప్రభాతవార్త:*



టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా నూతన కార్యవర్గాన్ని అమ్మ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు సన్మానించారు. ఆదివారం కరీంనగర్ ప్రెస్ భవన్‌లో ప్రత్యేక కార్యక్రమాన్ని అమ్మ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి జిల్లా నూతన కార్యవర్గంలో ఎన్నుకొబడిన జర్నలిస్టు నాయకులను శాలువాతో సత్కరించి, జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐజేయు రాష్ట్ర అధ్యక్షుడు నగునూరి శేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలా పని చేస్తున్న జర్నలిస్టులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రతిఫలం ఆశించకుండా నిరుపేదల కోసం స్వచ్ఛంద సంస్థలుకు మద్దతు ఇవ్వాలన్నారు. అనంతరం ఐజేయు జిల్లా అధ్యక్షుడు తాడూరు కరుణాకర్ మాట్లాడుతూ జిల్లా నూతన కార్యవర్గాన్ని సన్మానించిన అమ్మ స్వచ్ఛంద సంస్థ నిర్వహకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. బిజెపి మహిళ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పి సుజాత రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభమైన అమ్మ స్వచ్ఛంద సంస్థ భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలని ఆకాం క్షించారు. ఈ కార్యక్రమంలో ఐజేయు జిల్లా ఉపాధ్యక్షుడు విజయ భాస్కార్, ఒంటెల కృష్ణ, సంయుక్త కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు విజయ సింహారావు, మారుతి, అమ్మ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు సుజాత రెడ్డి, శైలజా రెడ్డి, విశాలి, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన జివిఆర్

*ప్రభాతవార్త, ఇల్లందకుంట :*



ఇల్లందకుంట మండలంలోని వంతడుపుల గ్రామ సర్పంచ్ కంది దిలీప్‌రెడ్డి నానమ్మ కంది పుల్లమ్మ ఇటీవల మృతి చెందగా టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, సుడా చైర్మన్ జి.వి రామకృష్ణారావు ఆదివారం వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు అరుణ-సదానందం, రహీంఖాన్, మానస-మహేందర్, మొగిళి, రాజిరెడ్డి, ఎంపిటీసీలు ఎక్కటి సంజీవరెడ్డి, చిన్నరాయుడు, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు పొనగంటి మల్లయ్య, కనుమల్ల గణపతి, పింగిళి రమేష్, పీఏసిఎస్ వైస్ చైర్మన్ కొమురెల్లి, టిఆర్ఎస్ యూత్ నాయకులు అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పాత్రికేయుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

*మానకొండూర్, ప్రభాతవార్త :*



మానకొండూర్ మండల ఓ పత్రికలో పాత్రికేయునిగా పనిచేస్తున్న భూమయ్య తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం పాత్రికేయుని కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు ఎండి తాజ్, తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞాన సరస్వతి ఆలయ నిర్మాణానికి విరాళం


*చొప్పదండి ప్రభాతవార్త:*

చొప్పదండి పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న జ్ఞాన సరస్వతి ఆలయ నిర్మాణానికి విరాళాన్ని అందించి భక్తిని చాటుకున్నారు. ఈ మేరకు పట్టణానికి చెందిన ఉసికే జననిదేవి నర్సింహారెడ్డి దంపతులు 30116 రూపాయలను ఆలయ నిర్వహకులకు విరాళంగా అందజేశారు. ఈసందర్బంగా నిర్వహకులు మాట్లాడుతూ డిసెంబర్ 6 నుండి 9 వరకు ఆలయప్రతిష్టా మహోత్సవాన్ని నిర్వహిస్తున్నామని, దైవానుగ్రహంతో దాతలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు ఉసికే దామోదర్‌రెడ్డి, ఉసికే రాజశేఖర్ రెడ్డి (శేషు), ఆలయ నిర్వహకులు సింహచలం జగన్‌మోహన్‌స్వామి, గుర్రం ఆనందరెడ్డి, సంబోజి శేఖర్, మొలుమురి రమేష్, కుర్మచలం రత్నాకర్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఉంటే గురువులకు ఆనందం

### -వివేకానందా విద్యాసంస్థల ఆదినేత పి.లక్ష్మారెడ్డి

*ప్రభాతవార్త,గంగాధర.*



విద్యార్థులు ఉన్నత స్థాయి ఉంటే చదువు చెప్పిన గురువులకు ఆనందంగా ఉంటుందని వివేకానందా విద్యాసంస్థల ఆదినేతలు పర్రెం లక్ష్మారెడ్డి, గుడి అనంతరెడ్డి అన్నారు. గంగాధర మండల కేంద్రంలోని వివేకానందా పాఠశాలలో పదవతరగతి 2003-04 విద్యాసంవత్సరానికి చెందిన విద్యార్థులు గంగాధరలోని ఓ ఫంక్షన్‌హాలులో విద్యార్థులు సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్బంగా మాట్లాడారు. చిన్ననాటి నుండి పాఠశాలలో చదివి ఆదేస్పూర్తితో ఉన్నత విద్య అభ్యసించినవారు. వృత్తి పరమైన, వ్యాపారపరంగా మంచి స్థాయిలో ఉండడం అభినందనీయమని అన్నారు. పరస్పర సహాకారంతో ముందకు వెళ్ళాలని సూచించారు. విద్యార్థి దశలో ఉన్నప్పుడు కలిగిన అనుభవాలను గుర్థు చేసుకున్నారు. పాఠశాల యాజమాన్యాన్ని, వారికి చదువు చెప్పిన గురువులను శాలువాలతో సన్మానించి జ్ఞాపికను అందించారు. ప్రతి ఒక్కరు మంచి స్థాయిలో ఉండాలని గురువులు ఆకాంక్షించారు. విద్యార్థులు వారి చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. నృత్యాలు చేశారు. రోజంతా ఆనందాంగా గడిపారు. ఈకార్యక్రమంలో ఆద్యాపకబృందం ఉషారాణి, సంతోష్‌రెడ్డి, రవీందర్ అరుణ, కృష్ణవేణి, మీరయ్య, కుమార్, మల్లయ్య, రవి, రాజేశం విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామదేవతల ప్రతిష్టాపనకు రూ.10వేలు అందజేసిన గడ్డం నాగరాజు

*మానకొండూర్, ప్రభాతవార్త :*



మండలంలోని శ్రీనివాస్‌నగర్ గ్రామంలో శ్రీమహలక్ష్మి భూలక్ష్మి, సహిత బొడ్రాయి ప్రాణ ప్రతిష్ట మహోత్సవం డిసెంబర్ 1నుండి 4వరకు కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. బీజేపీ మానకొండూర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ గడ్డం నాగరాజు గ్రామ దేవతల ప్రతిష్టాపనకు రూ.10వేలు విరాళంగా గ్రామ పెద్దలకు ఆదివారం అందజేశారు. గ్రామదేవతల పూజించుకోవడం అనాదిగా వస్తుందని పూరాతన పద్ధతులను ందరు అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు రాపాక ప్రవీణ్, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షుడు వియాపురం లక్ష్మణాచారి, మండల ప్రధాన కార్యదర్శి సోన్నాకుల శ్రీనివాస్, బీజేవైఎం మండలాధ్యక్షుడు భాషబోయిన ప్రదీప్‌యాదవ్, శ్రీనివాస్‌నగర్ బూత్ అధ్యక్షులు శానకొండ రవీందర్, పురం సంజీవ్, కొట్టె నరేష్, కొట్టె అశోక్, రేశవేణి తిరుపతి, ఉపసర్పంచ్ రాజయ్య, పురం కుమార్ పాల్గొన్నారు.




## బాధితుని కుటుంబాన్ని పరామర్శించిన చంద్రుపట్ల సునీల్ రెడ్డి

*ముత్తారం, ప్రభాతవార్త.*



ముత్తారం మండలం ఖమ్మంపల్లికి చెందిన కాటం సరోజన ఇటీవల అనారోగ్యంతో బాధ పడుతూ మృతి చెందగా ఆమె కుటుంబాన్ని బిజెపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి ఆదివారం పరామర్శించారు. మృతురాలి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్త పరిచారు. ఆయన వెంట మంథని బిజెపి పట్టణ అధ్యక్షుడు ఎడ్ల సదాశివ్, నాయకులు అల్లం తిరుపతి, తన్నీరు రాజేశం, కెక్కర్ల రాము తదితరులున్నారు.

## పద్మశాలి ముత్తారం గ్రామ కమిటీ ఎన్నిక


*ముత్తారం, ప్రభాతవార్త.*



పద్మశాలీ సేవా సంఘం ముత్తారం గ్రామ కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. మండల కేంద్రంలో పద్మశాలి సేవా సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు గుట్ల రమేష్, మండల శాఖ అధ్యక్షులు చిందం సదానందం ఆధ్వర్యంలో ఎన్నికల అధికారి పరికిపండ్ల మొగిలి సమక్షంలో ఎన్నికలను నిర్వహించారు. అధ్యక్షునిగా గూట్ల రవీందర్, ప్రధాన కార్యదర్శిగా కల్యాణపు రాజు, ఉపాధ్యక్షులుగా ఎనగందుల రమేష్, కల్యాణపు చిన్న రాజమల్లు, సహాయ కార్యదర్శిగా తాటిపాముల సదయ్య, బూర సుగుణ, కోశాధికారిగా దురిశెట్టి కుమారస్వామితోపాటు కార్యవర్గ సభ్యులను ఈ సందర్భంగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం గ్రామ అధ్యక్షునిగా ఎన్నికైన గూట్ల రవీందర్‌కు సన్మానం చేశారు.

## పారమితలో నేషనల్ రేసింగ్ డే వేడుకలు

*కరీంనగర్ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:*



74వ నేషనల్ రేసింగ్ డే వేడుకలు నగరంలోని పారమిత పాఠశాలలో ఘనంగా నిర్వహించినట్లు డైరక్టర్ హనుమంతరావు పేర్కొన్నారు. ఆదివారం పారమిత పాఠశాలలో నేషనల్ రేసింగ్ డే వేడుకలను జ్యోతి ప్రజ్వలను చేసి ఆయన ప్రారంభించారు. ఈ సందంర్భంగా హనుమంతరావు మాట్లాడుతూ దేశ సేవలో నేషనల్ క్యాడెట్లు చేస్తున్న కృషి హర్షణీయమన్నారు. పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులు ఎన్‌సిసి పట్ల మరింత అవగాహన పెంపొందించుకోవలన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ ప్రసాదరావు, డైరెక్టర్ వినోద్‌రావు, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా సహా ఔత్సాహిక తెలంగాణ యువత సద్వినియోగం చేసుకోవాలి

- శిక్షణ గమ్యస్థానంగా ఐటిడిఆర్
- మంత్రి కేటిఆర్ ప్రత్యేక చొరవ... అశోక్ లే ల్యాండ్ సహకారంతో ఏర్పాటు
- పెద్ద నగరాల్లో ఉండే ఇలాంటి సంస్థ మండేపల్లిలో ఏర్పాటు చేయడం మనందరికీ గర్వకారణం
- కొత్తగా డ్రైవింగ్ నేర్చుకునే వారికే కాకుండా ఇప్పటికే డ్రైవింగ్ వృత్తిలో ఉన్న వారికి స్వల్ప కాలిక శిక్షణ కోర్సులు పెట్టాలి
- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్

**తంగళపల్లి, ప్రభాతవార్త :** డ్రైవింగ్ కూడా పఠనం లాంటిదేనని... వాహన చోదక రంగంలో అన్ని అంశాలను ఆమూలాగ్రం నేర్చుకోవాలనే ఉద్దేశంతో రాష్ట్ర మంత్రి కేటిఆర్ ప్రత్యేక చొరవతో అశోక్ లేలాండ్ సంస్థ సహకారంతో తెలంగాణలో మొట్టమొదటి ఐటిడిఆర్‌ను రాజన్న సిరిసిల్ల జిల్లాలోని మండేపల్లి గ్రామంలో ఏర్పాటు చేశామని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ తెలిపారు. ఈ సంస్థ దా ్వరా అంతర్జాతీయ ప్రమాణాలతో డ్రైవర్లకు శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నందున తెలంగాణ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నిపుణులైన డ్రైవర్లుగా సేవలందించాలని కోరారు. ఆదివారం తంగళపలి ్ల మండలం మండేపల్లిలోని ఏర్పాటు చేసిన ఐటిడిఆర్ సంస్థ నిర్వహణ తీరు, సంస్థను మరింత అభివృద్ధి, ఆదరణను పెంపొందించేందుకు తీసుకోవాల్సి న చర్యలను పరిశీలించేందుకు రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ ఐటిడిఆర్‌ను సందర్శించారు. సంస్థలో శిక్షణ పొందుతున్న అభ్యర్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019 సంవత్స రం కంటే ముందు తాను కరీంనగర్ పార్లమెంట్ సభ్యులుగా ఉన్నప్పుడు మంత్రి కేటిఆర్, తాను తెలంగాణలో ఐటిడిఆర్‌లాంటి సంస్థ ఉండాలని భావించామన్నారు. రాష్ట్ర మంత్రి కేటిఆర్ అశోక్ లేలాండ్ సంస్థతో మాట్లాడి సువిశాలమైన స్థలంలో అన్ని సదుపాయాలతో ఐటిడిఆర్ ఏర్పాటు చేశారన్నారు. గత సంవత్స రం జూన్‌లో ఈ సంస్థను రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించుకున్నామని తెలిపారు. దాదాపుగా 5 లక్షల మంది ప్రమాదాల బారినపడి వైకల్యం బారినపడుతున్నారని తెలిపారు. దీనిని నివారించాలంటే నిపుణులైన డ్రైవర్లను తీర్చిదిద్దడం ఒక్కటే పరిష్కారం అని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత జనాభా పెరుగుదలతో పాటు వాహనాల సంఖ్య కూడా అంతకంతకు పెరుగుతూ వస్తుంది అన్నారు. కాలక్రమంలో డ్రైవర్లకు శిక్షణ ప్రాధాన్యతను గుర్తించిన సింగరేణి, ఆర్టీసి వంటి సంస్థలు శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేయిస్తున్నామని తెలిపారు. ఐటిడిఆర్‌లో కూడా సింగరేణి సంస్థ సౌజన్యంతో డ్రైవర్లకు వృత్తి నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డ్రైవింగ్‌లో డిప్లమా, సర్టిఫికెట్ కోర్సులు కూడా పెట్టాలని డ్రైవర్ల నుంచి డిమాండ్ వస్తున్న దృష్ట్యా ఆ ఆలోచన చేయాలని ఐటిడిఆర్ బాధ్యులను సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి కొండల్‌రావు, ఐటిడిఆర్ బాధ్యులు నుజుమ్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.







# సెస్ ఎన్నికల్లో అన్ని స్థానాలు గెలుపొందాలి





- కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే రమేష్‌బాబు

**వేములవాడ, ప్రభాతవార్త :** రాబోయే సెస్ ఎన్నికల్లో అన్ని స్థానాల్లో టిఆర్ఎస్ పార్టీ విజయం సాధించాలని వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు అన్నారు. సంగీత నిలయంలో ఆదివారం నియోజకవర్గంలోని మండలాల అధ్యక్షులు పార్టీ నాయకులు కార్యకర్తలతో ఎమ్మెల్యే సమావేశం అయ్యారు. సెస్ ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేసి టిఆర్ఎస్ పార్టీ విజయానికి కృషిచేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి విస్తృత ప్రచారం చేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రెండో విడతలో 1500 మందికి దళితబంధు మంజూరయ్యాయని 500 మందికి దళితబంధు అందజేద్దామని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న అన్ని పనులు 2023 అక్టోబర్ లోపల పూర్తి చేసుకోవాలని ముఖ్యమంత్రిని ఆదేశించినట్లు పేర్కొన్నారు. బద్దిపోచమ్మ ఆలయ పనులు త్వరలో ప్రారంభం అవుతాయని తెలిపారు. దేవాలయాలు సమగ్ర అభివృద్ధికి టిఆర్ఎస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏనుగు మనోహర్‌రెడ్డి, ఎంపీపీ, జడ్పీటీసీలు, మార్కెట్ కమిటీ చైర్మన్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అన్ని మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.

# ఏడు పదుల వయసులోను వాకింగ్ మరవని వైద్యుడు

- మనిషి కనీసం ఇరవై నిమిషాలైనా నడవాలి : చింతోజు రాజారాం

**ముస్తాబాద్, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో సుమారు ముప్పై సంవత్స రాలకు పైగా ప్రజలకు వైద్య సేవలందిస్తూ నిరంతర శ్రామికుడిగా ఏడు పదుల వయసులోను ప్రతీరోజు వాకింగ్ చేస్తూ యువతకు స్ఫూర్తినిస్తున్నారు. వానాకాలం అయినా ఎండాకాలం, చలికాలం అయినా క్రమం తప్పకుండా ప్రతిరోజు ఉదయం నడకను మాత్రం మరువరు. వారిని వాకింగ్‌లో వార్త దినపత్రిక విలేఖరి పలకరించగా నడక గూర్చి పలు విషయాలు తెలియజేశారు. మనిషి జీవితంలో నడక ఎంతో ప్రాముఖ్యమైనదని రోజులో కనీసం ఇరవై నిమిషాలు నడకకు కేటాయిస్తే రోజంతా ఎంతో ఉత్సా హంగా ఉంటారని అన్నారు. నడక వల్ల గుండెకు ఎంతో మేలు కలుగుతుందని చెడు కొలెస్ట్రాల్‌ను పెరగకుండా కాపాడుకోవచ్చని, మానసిక ప్రశాంతత కలగడం వల్ల హైబీపీ, షుగర్ దరిచేరకుండా ఉంటుందని, ఒకవేళ హైబీపీ, షుగర్ ఉన్నవారు వాకింగ్ చేయడం వల్ల వాటిని నియంత్రణలో ఉంచవచ్చని అన్నారు. నేటి యువత బద్ధకంతో ఉబకాయులుగా తయారవుతున్నారని అది ప్రమాదానికి సంకేతం కావున చిన్నా పెద్దా తేడా లేకుండా వయస్సుతో నిమిత్తం లేకుండా రోజు ఉదయం కనీసం ఇరవై నిమిషాల పాటు నడవాలని అన్నారు.



### స్నేహితులతో నడక ఎంతో మంచిది

- డాక్టర్ చింతోజు రాజారాం



నేను ఇన్నేళ్ళుగా వాకింగ్ స్నేహితులు లేకుండా ఎప్పుడూ చేయలేదు. వయస్సు పెరిగాక నడక సమయంలో ప్రక్కనే స్నేహితులు ఉంటే వారితో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ నడుస్తుంటే శరీరానికి అలసట తెలియదు. మనసు తేలిక పడుతుంది. ఉదయం నుండి రాత్రి వరకు పేషెంట్లతో కాలం గడిపే నాకు ఉదయం స్నేహితులతో నడిచే నడక ఎంతో ఉత్సా హాన్ని ఇస్తుందన్నారు. ప్రజలంతా రోజు తప్పనిసరిగా వాకింగ్ అలవాటు చేసుకోవాలని ఈ సందర్భంగా డాక్టర్ చింతోజు రాజారాం కోరారు.

# కల్తీ వ్యాపారం చేస్తే కఠిన చర్యలు

## వార్త కథనానికి స్పందన

- జిల్లా ఫుడ్ అధికారి అనూష - కోనరావుపేటలో హోటళ్ల పై ఫుడ్ సేఫ్టీ అధికారుల దాడులు

**కోనరావుపేట,ప్రభాతవార్త:** ఆహార పదార్థాలు కల్తీ చేసి వ్యాపారం చేస్తే కఠిన చర్యలు తప్పవని రాజన్న సిరిసిల్ల జిల్లా ఫుడ్ అధికారి అనూష హెచ్చరించారు. ఆదివారం కోనరావుపేట మండల కేంద్రంలో ఉన్న హోటళ్లు,ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ల దాడులు నిర్వహించారు. కల్తీ మెరుగు, తనిఖీలు కరువు అనే శీర్షిక వార్త దిన పత్రికలో ఆదివారం ప్రచురితం కావడంతో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అదేశాల మేరకు జిల్లా ఫుడ్ అధికారి అనూష హోటళ్ల పై దాడులు నిర్వహించి, తయారు చేసిన ఆహార పదార్థాలను తనిఖీ చేశారు. అదేవిధంగా పరిశుభ్రతను పరిశీలించారు. తయారు చేసిన ఆహార పదార్థాల శాంపిళ్లను తీసుకోని ల్యాబ్‌కు పంపించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలు పాటించకుండా వంటకాలు, ఆహారం తయారుచేసిన, వారి పై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ల్యాబ్ రిపోర్ట్‌లు రాగానే యజమానుల పై చర్యలు తీసుకుంటామన్నారు.

# జాతీయ హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైన రామడుగు క్రీడాకారిణి



**రామడుగు ప్రభాతవార్త:** ఈ నెల 26 నుండి 30 వరకు కర్నూలు నంద్యాలలో జరిగే 51 సీనియర్ మహిళల జాతీయ హ్యాండ్ బాల్ చాంపియన్ షిప్ పోటీలకు రామడుగు మండల కేంద్రానికి చెందిన క్రీడాకారిణి రాగంసాయి ప్రియ ఎంపికైనట్లు కరీంనగర్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్అద్యక్ష కార్యదర్శులు వీర్ల వెంకటేశ్వర్‌రావు బసరవేణి లక్ష్మణ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాగంసాయి ప్రియ జాతీయ పోటీలకు ఎంపిక కావడం పట్ల డివైస్‌కే రాజవీరు ఒలంపిక్ అసోసియేషన్ అద్యక్ష కార్యదర్శులు నందెల్లి మహిపాల్ జనార్ధన్ రెడ్డి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ఆనంద్‌కుమార్, బోయినపల్లి రమణరావు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌కు రామడుగు యువకులు




**రామడుగు ప్రబాతవార్త:** వేములవాడ పట్టణంలో నేటి నుంచి 30వ తేది వరకు జరుగుతున్న రాష్ట్రస్థాయి ఏడవ వాలీబాల్ టోర్నమెంట్ లో రామడుగు యువకులు ఎంపికయ్యారు. కరీంనగర్ జిల్లా జట్టుకు రామడుగు యువకుడు ముజాకీర్ కెప్టెన్ గా మరో యువకుడు సింహాచారి క్రీడాకారుడుగా పాల్గొంటున్నారు. రాష్ట్రస్థాయి వాలీబాల్‌టోర్నమెంట్‌కు రామడుగు మండల కేంద్రానికి చెందిన యువకులు ఎంపిక కావడం పట్ల గ్రామస్తులు క్రీడాకారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# రోడ్ల మరమ్మత్తులకు నిధులు మంజూరు చేయండి

**- పంచాయితీ రాజ్ మంత్రికి ప్రతిపాదనలు పంపిన ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు**

మంథని - ప్రభాతవార్త



మంథని నియోజకవర్గంలోని పెద్దపల్లి జిల్లా పరిధిలోని మంథని, ముత్తారం, రామగిరి, కమాన్‌పూర్ మండలాల్లోని పంచాయితీరాజ్ రోడ్లు చాలాచోట్ల బారీవాహనాలు, అధికలోడుతో పాటు వర్షాలకు దెబ్బతిన్నాయని వీటి మరమ్మత్తులకు వెంటనే నిధులు మంజూరు చేయాలని కోరుతూ ప్రతిపాదనలను పంచాయతీ రాజ్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును ఆదివారం మంథని ఎమ్మెలే్య శ్రీధర్‌బాబు అందజేశారు. మంథని డివిజన్‌లోని అనేక రోడ్లును బిటి రెన్యువల్ చేయటానికి ప్రభుత్వం ద్వార నిధులు మంజూరు చేయాలని ఆయన కోరారు. వీటిలో భాగంగా మంథని మండలంలోని సూరయ్యపల్లి నుండి ఖమ్మంపల్లి వరకు బిటి రెన్యువల్ రూ1.50కోట్లు, ఖానాపూర్ రోడ్డు బిటి రెన్యువల్‌కు రూ. 1.11కోట్లు, ఉప్పట్ల నుండి వేలాల రోడ్డు రూ.1.36కోట్లు, నాగెపల్లి రోడ్డు రూ.1.12కోట్లు, సిరిపురం రోడ్డు రూ. 46లక్షలు, చిన్నఓదాల వయా గోపాల్‌పూర్ రోడ్డు రూ. 8.10కోట్లు, శాస్త్రుళ్లపల్లి రోడ్డు రూ. 1.5 కోట్లు, గోపయ్యపల్లి నుండి లక్కేపూర్ రూ.95లక్షలు అదేవిధంగా రామగిరి మండలంలో రామయ్యపల్లి నుండి బుధవారం పేట రోడ్డు బిటి మరమ్మత్తులకు రూ. 62లక్షలు, ముత్తారం మండలంలో పోతారం నుండి సర్వారం వరకు బిటి మర మ్మత్తులకు రూ. 57లక్షలు, కమాన్‌పూర్ మండలంలో గోల్లపల్లి రోడ్డుకు బిటి మరమ్మ త్తులకు రూ. 1.4కోట్లు, గుండారం రోడ్డుకు రూ.63లక్షలు, కమాన్‌పూర్ నుండి పెంచికల్‌పేట్ రోడ్డుకు రూ. 87లక్షలు, ములకల పల్లి రోడ్డుకు రూ. 1.92కోట్లు, శాలపల్లి నుండి గుంటురు పల్లి రోడ్డుకు రూ. 85లక్షలు, పెంచికల్‌పేట నుండి ఎఫ్‌సిఐ గేట్ వరకు రూ.1.80కోట్ల ప్రతిపా దనలతో ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు నివేదికను అందించారు. వీటిని వెంటనే మంజూరు చేసేవిధంగా చూడాలని ఆయన కోరారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

చిగురుమామిడి, ప్రభాతవార్త



భారత రాజ్యాంగాన్ని పురస్కరించుకొని చిగురుమామిడి మండల కేంద్రంలో అంబేడ్కర్ చౌరస్తా వద్ద ఉదయం 9గంటలకు పోలీస్ శాఖ ఎస్సై దాస సుధాకర్ ఆధ్వర్యంలో జాతీయగీతాలాపన జనగణమన కార్యక్రమాన్ని మండల అధికారులు, మండల ఉన్నత ప్రజాప్రతినిధులు, యువకులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అక్షర ఫౌండేషన్ చైర్మన్, జడ్పీటీసీ గీకురు రవీందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విజేతలైన విద్యార్థులకు ఫౌండేషన్ వారి సహకారంతో నగదు బహుమతితో బాటు మెమొంటోలు అందజేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ సయ్యద్ ముబీన్ అహ్మద్, ఎంపిడీఓ ఎం నర్సయ్య, ఫ్యాక్స్ చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి, సర్పంచ్ బెజ్జంకి లక్ష్మన్, నాయకులు సాంబారి కొమురయ్య, కరివేద మహేందర్‌రెడ్డి, చాడ శ్రీధర్‌రెడ్డి, చిటుమల్ల శ్రీనివాస్, దాసరి ప్రవీన్‌కుమార్, బోయిని అశోక్, ముక్కెర సదానందం, ఎండీ సర్వర్, బోయిన వంశీకృష్ణ, బెజ్జంకి అంజయ్య, బుర్ర శ్రీనివాస్, వంతడ్పుల దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## వాణి విద్యానికేతన్ పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

సిరిసిల్ల, ప్రభాతవార్త :



రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని శ్రీవాణి విద్యానికేతన్ స్కూల్‌లో 1994-95 సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థినీ విద్యార్థులు అందరూ కలిసి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు. సుమారు 27 సంవత్సరాల క్రితం విడిపోయిన వారందరూ ఒకేచోట కలిసి వేడుకలు జరుపుకున్నారు. ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకొని యోగక్షేమాలు తెలుసుకున్నారు. చదువుకున్న రోజుల నాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు 27 సంవత్సరాల తర్వాత కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు. మిత్రులందరూ మంచి స్థాయిలో స్థిరపడడం సంతోషదాయకమని తెలిపారు. ఇప్పటి నుండి ప్రతి సంవత్సరం ఇలాగే కలుసుకుందామని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్‌రెడ్డి, రాజు, భాస్కర్, శ్రీనివాస్, నరేష్, మనోహర్, కవిత, మాలతి, పద్మ, నాగరాణి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన శాస్త్రం అంటే ఒక సత్యన్వేషణ

**- పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



విజ్ఞాన శాస్త్రం అంటే ఒక సత్యన్వేషణ అని, దీనిలో భారత దేశం ప్రపంచ దేశాలతో పోటీ పడుతూ విజయవంతంగా ముందుకు సాగుతుందని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. శనివారం పెద్దపల్లి పట్టణంలో ట్రినిటీ హైస్కూల్‌లో సైన్స్ఎక్స్పో సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన 200 మెగా ప్రయోగాలను ఆయన జ్యోతి ప్రజల్వన చేసి ప్రారంభించారు. పాఠశాల స్థాయిలో విద్యార్థులు చేసిన ప్రయోగాలు అన్నింటిని జడ్జిల ద్వారా ఏడు అంశాలలో విభజించి 21 ఉత్తమ ప్రదర్శనలను జాతీయ స్థాయిలో సైన్స్ ఎక్స్పోకి ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి, ప్రిన్సిపాల్ రణధీర్, వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి మాదిగ సామాజిక వర్గం పనిచేయాలి

వెల్గటూర్,ప్రభాతవార్త :



టిఆర్ఎస్ పార్టీ బలో పేతానికి మాదిగ సామాజిక వర్గం పనిచేయాలని దళిత సంఘాల జిల్లా నాయకులు చుంచు మల్లేష్ పేర్కొన్నారు జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలో ఆది వారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాదిగ సమాజిక వర్గం సీనియర్ నాయకులు రామగిరి మల్లేషం, లింగపల్లి లక్ష్మణ్,చొప్పదండి బుచ్చిలింగం, హాజరైయ్యారు. సమావేశంలో చుంచు మల్లేషం మాట్లాడుతూ మాదిగల అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ అనేక సంక్షేమ కార్యక్రమాలతో పాటు దళిత బంధు పథకం చేపట్టారని అన్నారు.రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఈ పథకాన్ని ఎలాంటి పక్షపాతి లేకుండా పారదర్శకంగా నిర్వహి స్తున్నారని తెలిపారు.మాదిగ సామాజిక వర్గం ఆర్థికంగా,రాజకీయంగా ఎదగాలంటే టిఆర్ఎస్ పార్టీ,ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో సాధ్యమౌతుందన్నారు.రాబోయే ఎన్నికల్లో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను ధర్మపురి నియోజకవర్గం నుంచి గెలిపించాలని మాదిగ సామాజిక వర్గం అహర్నిశలు పనిచేయాలని మల్లేష్ కోరారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిఆర్ఎస్ ఎండపల్లి మండల శాఖ అధ్యక్షుడు సింహాచలం జగన్ హాజరుకాగా బాబురావు,కాశిపాక శ్రీనివాస్,మాచర్ల తిరుపతి,మంతెన నాగరాజు,దికొండ నారాయణ,బోయిని మధు,దూడ రవి,తదితరులు పాల్గొన్నారు.

## ధృడ సంకల్పం ఉంటేనే ఉద్యోగ సాధన సులువే

సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త :



కానిస్టేబుల్స్,సబ్ ఇన్ స్పెక్టర్ ఉద్యోగాలలో తొలిమెట్టు విజయం సాధించారని అదే స్పూర్తితో రెండోతంతె ఈ వెంట్స్‌లలో విజయం సాధించాలని అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ విద్యార్థులు సూచించారు .అదివారం కళాశాల మైదనంలో పోలీస్ శాఖ అధ్వర్యంలో ఇస్తున్న ఉచిత శిక్షణ ఎస్ఐ,కాన్సి స్టేబుల్స్ ఈవెంట్‌లను సన్నదం అవుతున్న యువతకు శిక్షణ కార్యాక్రమాలను అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవిత లక్ష్యాన్ని చేరాలంటే ప్రణాళిక బద్ద కృషి అవసరం అన్నారు. నిరాశ దరిచేరనీయ వద్ద ని లక్ష్య సాధనలో ఇసుమంతైనా అశ్రద్ద వద్దని సూచించారు.సామర్థ్యం పాటు శిక్షకకులు చెప్పే టెక్నిక్ లపై దృష్టి పెట్టాలని అన్నారు.తమ తల్లిదండ్రుల తమపై పెట్టుకున్న నమ్మకాన్ని యువత నిలబెట్టాలని పేర్కొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే రసమయి

మానకొండూర్, ప్రభాతవార్త :



మానకొండూర్ మండల మాజీ సాక్షారాభరత్ మండల కోఆర్డినేటర్ పిట్టల సంపత్‌కుమార్ తల్లీ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ రసమయిబాలకిషన్ మృతురాలి కుటుంబాన్ని పిట్టల సంపత్‌ను పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్‌గౌడ్, ఎంపీపీ ముద్దసాని సులోచనశ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ రోడ్డ పృథ్వీరాజ్, ఉపసర్పంచ్ నెల్లి మురళి, ఎంపీటీసీ పిట్టల కవితమధు, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు నెల్లి శంకర్, ఎంసీఓలు గంగాధర రమేష్, మహేందర్, ఒరుగంటి సంతోష్, విసివోలు రాజు, కొంరెల్లి, సుధాకర్, శ్రీనివాస్, రాజు, మల్లేశ్, రవి, ముదిరాజ్ సంఘం కార్యవర్గ సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోళ్లు పూర్తి

**-హార్షం వ్యక్తం చేసిన రైతులు**

కోనరావుపేట, ప్రభాతవార్త



కోనరావుపేట మండలం మంగళ్లపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో కొనుగోళ్లు పూర్తి చేసుకున్నట్లు సింగిల్ విండో చైర్మన్ సంకినేని రామ్మోహన్‌రావు, వైస్ చైర్మన్ కాశవేణి మహేష్‌యాదవ్ తెలిపారు. కొలనూర్ సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయగా, అందులో ఆదివారం వరకు కొనుగోల్లు పూర్తి కావడంతో రైతులు హార్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామానికి చెందిన 72 మంది రైతుల నుంచి 6557 బస్తాల్లో 2 వేల 622 వందల క్వింటాళ్ల వరి ధాన్యంను సేకరించినట్లు వారు పేర్కొన్నారు. కొనుగోళ్ల సజావుగా సాగేందుకు సహకరించిన రైతులు, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

## సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలి

### - ముంపు గ్రామాల సమస్యల కోసం పాదయాత్ర చేసిన మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్

వేములవాడ, ప్రభాతవార్త :

మిడ్ మానేరు భూ నిర్వాసితులకు సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలను వెంటనే పరిష్కరించాలని కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. నిర్వాసితుల సమస్యల సాధన కోసం ఆదివారం ముంపు గ్రామాలలో ఆది శ్రీనివాస్‌తో కలిసి ఆయన పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ అధికార పార్టీ నేతలకు వచ్చే ఎన్నికల్లో ముంపు గ్రామాల ప్రజలు చిత్తుగా ఓడించాలన్నారు. తెలంగాణలో టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేను ప్రజలు తరిమికొడతారని పేర్కొన్నారు. ఉదాహరణకు మానకొండూరు ఎమ్మెల్యే పరిస్థితి గుర్తుందా అని మాట్లాడారు. కేసీఆర్ కుటుంబం ఇసుక మాఫియాలో కోట్ల రూపాయలు సంపాదిస్తూ ముంపు గ్రామాల సమస్యలు పరిష్కరించడం లేదని వాపోయారు. రాబోయేది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనని అధికారంలోకి రాగానే ముంపు గ్రామాల అన్ని సమస్యలు పరిష్కరిస్తామని చెప్పారు. పాదయాత్రలో అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కనకయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఉపాధ్యాయుడికి ఉత్తమ పురస్కారం

చందుర్తి, ప్రభాతవార్త :

చందుర్తి మండలం ఎన్గల్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడుగా




పనిచేస్తున్న అక్కపెల్లి యాదగిరి జవహర్‌లాల్ నెహ్రూ స్మారక పురస్కారాన్ని అందుకున్నారు. నల్లగొండ జిల్లాలో పుడమి సాహితీ తెలంగాణ వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యారంగంలో యాదగిరి చేసిన విశిష్ట సేవలకు మండలి చైర్మన్ గుత్త సుఖేందర్‌రెడ్డి చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్నారు. ఉత్తమ పురస్కారాన్ని అందుకున్న ఉపాధ్యాయుడు యాదగిరిని సర్పంచ్ లింగంపల్లి సత్తయ్య అభినందించారు.

## పేద ప్రజల సమస్యలను తెలుసుకునేందుకే షర్మిల పాదయాత్ర

ధర్మపురి, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రంలోని పేద ప్రజల సమస్యలను గుర్తించి ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చేందుకే వైయస్ఆర్ టిపి అధ్యక్షురాలు వైయస్ షర్మిల



పాదయాత్ర చేపట్టిందని వైయస్ఆర్ సిపి ధర్మపురి నియోజకవర్గ మహిళా ఇంచార్జి మోకెనపల్లి రాజమ్మ అన్నారు. వైయస్ షర్మిల పాదయాత్ర 3500 కిలోమీటర్లు పూర్తయిన సందర్భంగా వైయస్ఆర్ టిపి నాయకులు ధర్మపురి మండల కేంద్రంలో ఆదివారం నంది విగ్రహం వద్ద సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా రాజమ్మ మాట్లాడుతూ తెలంగాణలో ఇప్పటి వరకు 260 రోజుల్లో 3500 కిలోమీటర్ల పాదయాత్ర పూర్తి చేశారని ప్రజల సంక్షేమం కోసం వైయస్ షర్మిల కృషిచేస్తుందన్నారు. రాబోవు కాలంలో తెలంగాణలో వైయస్ఆర్ టిపి అధికారంలోకి వస్తుందని షర్మిల నేతృత్వంలో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి పాలన తిరిగి కొనసాగుతుందని పేర్కొన్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ టిపి నాయకులు స్వరూప, కార్యకర్తలు అశోక్, కవిత, లత, చంద్రమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదల వైద్యానికి ప్రభుత్వం అండ

### - ఎమ్మెల్యే చెన్నమనేని

చందుర్తి, ప్రభాతవార్త :

నిరుపేదల వైద్యానికి తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుందని వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు అన్నారు. చందుర్తి మండలం మూడపల్లి గ్రామానికి చెందిన కబడ్డీ క్రీడాకారుడు దుమ్ము రమేష్ కీళ్ల నొప్పులతో బాధపడుతుండగా హైదరాబాద్ నిమ్స్‌లో చికిత్స కోసం రెండు లక్షల ఎల్‌వోసిని ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రమేష బాబు మాట్లాడుతూ గ్రామాల్లోని వైద్యం చేయించుకోలేని పరిస్థితుల్లో ఉన్న వారికి తెలంగాణ ప్రభుత్వం ఎప్పటికప్పుడు అండగా ఉంటూ ఆర్థికసాయం అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చిలుక అంజిబాబు, రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, టిఆర్ఎస్ నాయకులు బైరగోని రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## నేడు చందుర్తిలో కుటుంబ నియంత్రణ శిబిరం

చందుర్తి, ప్రభాతవార్త :

చందుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం కుటుంబ నియంత్రణ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు చందుర్తి వైద్యాధికారి మసూద్ అహ్మద్ తెలిపారు. ఈ ఆసుపత్రిలో పురుషులకు మాత్రమే శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మండలంలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేసుకునేవారు తమ పేర్లను గ్రామంలోని ఆరోగ్య కార్యకర్తల వద్ద నమోదు చేసుకోవాలన్నారు.



## టిఐటిప రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శిగా సంతోష్‌రెడ్డి

చందుర్తి, ప్రభాతవార్త :

తెలంగాణ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అసోసియేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శిగా చందుర్తి మండలం బండపల్లి గ్రామానికి చెందిన చింతలపల్లి సంతోష్‌రెడ్డి నియామకమయ్యారు. శనివారం టీ హబ్‌లో నిర్వహించిన ఎడ్యూకేషన్ ఎక్సలెంట్ అవార్డులో తెలంగాణ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అసోసియేషన్ గ్లోబల్(టిఐటిఏ) అధ్యక్షులు సందీప్ కుమార్, మక్తల సంతోష్‌రెడ్డిని రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శిగా నియమించారు. తన నియామకానికి కృషిచేసిన టిఐటిప బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమ్మద్ మహమూద్ అలీ(టిఐటిఏ) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా కార్యదర్శులు, తెలంగాణ జిల్లాల నుండి వచ్చిన విద్యార్థులు పాల్గొన్నారు. టిఐటిప జిల్లా కార్యదర్శులుగా నియామకమైన సంతోష్‌రెడ్డిని బండపల్లి ఎంపిటిసి గడ్డం [illegible] అభినందించారు.



# ధాన్యం పోయిన ధనం రాకపాయే

### - కోట్ల రూపాయల కమిషన్ రాక అవస్థలు పడుతున్న కొనుగోళ్ల సెంటర్ల నిర్వాహకులు

సిరిసిల్ల, ప్రభాతవార్త :

రాజన్న సిరిసిల్ల జిల్లాలో సాగు అవుతున్న వరి పంటను కొనేందుకు అధికారులు కార్యచరణ ప్రారంభించారు. కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు, వసతుల కల్పనపై దృష్టిసారించారు. ఇదిలా ఉంటే గత రెండు సీజన్లో డిఆర్‌డిఎ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు నిర్వహించిన మహిళా సంఘాలకు, ఇతర కొనుగోలు కేంద్రాలకు ఇప్పటి వరకు కమిషన్ రాలేదు. దాంతో మహిళా సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంట ఉత్పత్తులను కొనుగోలు చేస్తూ రైతుల మద్దతు ధర అందిస్తూనే మరోవైపు తమ సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేస్తున్నారు. ఏటా వానాకాలం, యాసంగి ఇలా రెండు పర్యాయాల్లో ఐదు నెలలపాటు కష్టపడి శ్రమ కోర్చినా... వీరికి అందాల్సిన కమీషన్ డబ్బులు ఇప్పించడంలో జిల్లా అధికారులు పట్టించుకోవడం లేదు. గత రెండు సీజన్లో (2021-2022 వానాకాలం, 2021-2022 యాసంగి) రావలసిన కమీషన్ ఇంతవరకు చెల్లించలేదు.

#### ఇచ్చేది తక్కువ అది కూడా ఆలస్యంగా...

కొనుగోలు చేసిన ధాన్యంలో క్వింటాల్‌కు రూ.32 రూపాయలు కమీషన్ కింద సంఘంలో జమ చేస్తారు. ప్రతీ కేంద్రంలో ఒక సీఏ, ఒక బుక్ కీపర్ ఇద్దరు గ్రామ సమైఖ్య మహిళలు కలిపి నలుగురు ఉంటారు. వీరికి కూలి మరియు నిర్వహణ ఖర్చులు పోను మిగతా సొమ్ము సంఘంలో జమ చేస్తారు. అధికారులు, రైతులతో సమన్వయంగా వీరు వ్యవహరిస్తూ రైతులకు మద్దతు అందించేందుకు కృషిచేస్తున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో రబీలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు 254 ఉన్నాయని అన్నారు. 3 మార్కెట్ యార్డులు, కరీంనగర్ మార్కెటింగ్ సొసైటీలు(డిసిఎంఎస్)లు 10, ఐకెపి సెంటర్లు 54, మెప్మా4, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు (పిఏసిఎస్) 183, రబీ ధాన్యంలో కొనుగోలు చేసిన వీరికి అన్ని ధాన్యం కొనుగోలు సెంటర్లు కలిపి గన్నీ సంచులు రికవరీ డబ్బులు సుమారు 57 లక్షల రూపాయలు పోగా, 7 కోట్ల 82 లోల 82 వేల 260 రూపాయలు రావాల్సి ఉంది. ఖరీఫ్ 2021-2022లో ధాన్యం కొనుగోళ్ల 256 సెంటర్లు ఏర్పాటు చేశారు. అన్ని సెంటర్లకు కలిపి గన్నీల సంచుల తరుగు రూ.54 లక్షల, 22 వేల రూపాయలు కటింగ్ పోగా, 8 కోట్ల 29 లక్షల 33 వేల రూపాయలు కమీషన్ ప్రభుత్వం నుండి రాకుండా ఆగిపోయింది. తమకు రావాల్సిన కమీషన్ రాకపోవడంతో ఆవేదన చెందుతున్నారు. ఈ విషయమై జిల్లా పౌరసరఫరాల అధికారి డిఎం హరికృష్ణను సంప్రదించగా కమిషన్ డబ్బుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని డబ్బులు రాగానే అందజేస్తామని అన్నారు.

## దివ్యాంగులు వ్యాపార రంగంలో రాణించారు

### -- అధికారి బండి సత్యం

జమ్మికుంట, ప్రభాత వార్త:

దివ్యాంగులు వ్యాపార రంగంలో రాణించాలని అధికారి బండి సత్యం అన్నారు. జమ్మికుంట సాయిరాం డిగ్రీ కాలేజీలో జమ్మికుంట వికలాంగుల సంక్షేమ సేవా సంఘం క్యాడర్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఎనేబుల్ ఇండియా సహకారంతో గ్రామీణ ఉపాధీ లక్ష్యం రూరల్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ మిషన్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి బండి సత్యం గరువుసే ఆఫీసర్ మాట్లాడుతూ.... గ్రామీణ ప్రాంతాల్లోని దివ్యాంగులు వ్యాపారంలో ఎదగడానికి వారికి అవగాహన కల్పించడం జరిగింది. అదే విధంగా ఆదివారం 25 మంది దివ్యాంగులను ఈ శిక్షణ కార్యక్రమానికి ఎంపిక చేయడం జరిగింది. పది రోజులు శిక్షణ అనంతరం వీరి నైపుణ్యాలను ఆర్థిక అభివృద్ధి కోసం వారు ఎంచుకున్న రంగంలో ఆర్థిక రుణాన్ని బ్యాంకులు, వికలాంగుల సంక్షేమ శాఖ, ఇతర స్వచ్ఛంధ సంస్థల, దాతలు సహకారంతో వీరి ఉపాధీకి తగిన రుణాన్ని అందించేలా చేస్తూ దివ్యాంగుల జీవితాల్లో ఆర్థిక అభివృద్ధి చేయడమే ఈ సంస్థ యొక్క ముఖ్య లక్ష్యం అన్నారు. అదే విధంగా క్యాడర్ సంస్థ రాష్ట్ర ఉపాధ్యక్షులు నెరుపటి రవి మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నాయి బ్రాహ్మణులకు ఉపాధీ రంగంలో 250 యూనిట్లు ఉచిత విద్యుత్ నుఅందిస్తుందో అట్టి అవకాశాన్ని వికలాంగులకు సైతం 250 యూనిట్లు ఉచిత విద్యుత్‌ను స్వయం ఉపాధీ పొందుతున్న దివ్యాంగులు కూడా వర్తింపజేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట వికలాంగుల సంఘం అధ్యక్షులు రమేష్, శనిగరపు కోశాధికారి ముత్యాల రంగయ్య, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గజల్, సతీష్, వివిధ మండలాల వికలాంగులు తదితరులు పాల్గొన్నారు.



## యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షునిగా ఐలయ్య యాదవ్ నియామకం

జమ్మికుంట, ప్రభాత వార్త:

ఓదెల మండలంలోని హరిపురం గ్రామానికి చెందిన గుండేటి ఐలయ్య యాదవ్ ను యాదవ హక్కుల పోరాట సమితి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులుగా నియమిస్తూ యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు మేకల రాములు యాదవ్ ను కరీంనగర్‌లో నియామక పత్రాలు అందజేశారు. వారు మాట్లాడుతూ... గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు యాదవుల హక్కుల కోసం పోరాటం చేయాలని, యాదవుల అభివృద్ధికి కృషి చేయాలని, యాదవులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని రాముల యాదవ్ అన్నారు. అనంతరం జాతీయ అధ్యక్షులు రాములు యాదవ్‌ను సన్మానించిన గుండేటి ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ... ఆదివారం కరీంనగర్ బైపాస్ రోడ్‌లో కాల్వ నర్సయ్య విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. యాదవుల హక్కుల కోసం పాదయాత్ర చేపట్టారు. అనంతరం నన్ను పెద్దపల్లి జిల్లా అధ్యక్షులుగా నియమించినందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ నా నియామకాన్ని కృషి చేసినటువంటి యాదవ హక్కుల పోరాట సమితి గౌరవ అధ్యక్షులు షాద్ నగర్ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌కు, కుల బంధువులందరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆనాడు కాల్వ నర్సయ్య నాయకత్వంలో గ్రామగ్రామనా యాదవ సంఘంని బలపరుస్తూ కృషి చేయడం జరిగింది. అదే విధంగా ప్రతి యాదవ కుటుంబానికి న్యాయం జరిగే విధంగా పోరాడుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు గుంపుల ఓదెలు యాదవ్, యాదవ డైరీ చైర్మన్ వ్యాసం మల్లేశం యాదవ్, కొండ్ర రవి యాదవ్ పాల్గొన్నారు.



## అయ్యా ముఖ్యమంత్రి... మీకు ఓట్లు వేయాలంటే మేము బ్రతికి ఉండాలి కదా...

### -- మేము బ్రతికి ఉండాలంటే రోడ్లు బాగు చేయించండి

### -- రోడ్డుపై కూర్చోని వినూత్న నిరసన తెలుపుతున్న బాధ్యత గల పౌరుడు పూదరి శివ కుమార్ గౌడ్

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

అయ్యా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు సారూ... హుజురాబాద్ నియోజకవర్గంలోని మా మానేరు నుండి ఇసుక ఎంతైనా తీసుకెళ్ళండి, భారీ పెద్ద పెద్ద టక్కులతో తీసుకెళ్ళండి కానీ మా యొక్క రోడ్లను మాత్రం నాశనం చేయకండి అయ్యా అని వినూత్న రీతిలో నిరసన తెలుపుతున్న సామాజిక కార్యకర్త బాధ్యత గల పౌరుడు పూదరి శివ కుమార్ గౌడ్ కోరారు. అయ్యా కరాబ్ అయిన రోడ్లను తట్టెడు మన్నుతో కూడుపయిండయ్యా అని తన ఆవేదన ను వెలిబుచ్చారు. ఎందుకంటే మేము సామాన్యమైన ప్రజలం కదా. అయ్యా ఇక్కడున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు అందరూ ఈ రోడ్ల వెంటనే వెళ్తుంటారు. కానీ ఈ సమస్య వాళ్లకు అర్థం కావడం లేదు అయ్యా. మేము ఓట్లు వేసి గెలిపియ్యాలి అంటే మేము బ్రతికుంటేనే కదా ఓట్లు వేసేది. ఎవరికి ఎలాంటి రోడ్ల వల్ల ఏ ప్రమాదం జరిగిన అది మీదే బాధ్యత అయ్యా అని సామాజిక కార్యకర్త బాధ్యత గల పౌరుడు పూదరి శివ కుమార్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు.



## శిక్షణ అభ్యర్థులకు ట్రాక్ సూట్ అందించిన కేతిరెడ్డి

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

తెలంగాణ స్టేట్ లెవల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సబ్ ఇన్స్పెక్టర్, కానిస్టేబుల్ ప్రిలిమనరి రాత పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు తిమ్మాపూర్ మండల కేంద్రంలోని శిశు మందిర్ మైదానంలో రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి లు సంయుక్తంగా ట్రాక్‌సూట్ అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రసమయి, దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రిలిమనరీ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు అభినందనలు తెలిపారు. పీఈటీ, పిఎంటీ, మెయిన్స్ పరీక్షలో కూడా ఉత్తీర్ణత సాధించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అదేశించడం జరిగింది. పీఈటీ, పిఎంటీ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు మెయిన్స్ పరీక్ష ప్రిపరేషన్ కి కావాల్సిన సహాయ సహకారాలు అందిస్తామని రసమయి బాలకిషన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అశోక్ రెడ్డి, కోచ్ లాజరస్ తదితరులు పాల్గొన్నారు.



## యాదవ హక్కుల యువజన పోరాట అధ్యక్షునికి సన్మానం

మల్యాల, ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా యాదవ హక్కుల పోరాట సమితి యువజన విభాగం అధ్యక్షునిగా మల్యాల మండలం మేడంపల్లి గ్రామానికి చెందిన కొక్కెర మల్లేష్ యాదవ్ ఎన్నికయ్యారు. దీంతో ఆదివారం రాష్ట్ర బిజెపి అధ్యక్షులు కరీంనగర్ పార్లమెంటరీ ఎంపి బండి సంజయ్ మల్లేష్ యాదవ్ ను పిలిపించుకుని కరీంనగర్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘు శ్రీనివాస్, సందీప్, సంఘు నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర 2వ మహాసభలకు బయలుదేరిన రైతు సంఘం ప్రతినిధుల బృందం

జమ్మికుంట, ప్రభాత వార్త:

ఈనెల 27,28,29 తేదిలలో నల్గొండలో జరిగే తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర 2వ మహాసభలకు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రతినిధుల బృందం జమ్మికుంట నుండి బయలుదేరి వెళ్ళారు. మూడు రోజుల పాటు జరిగే రాష్ట్ర మహాసభలలో రైతు సమస్యలపై సుదీర్ఘంగా చర్చించనున్నట్లు వారు తెలిపారు. రైతు వ్యతిరేక చట్టాలను వ్యతిరేకంగా చేపట్టబోయే ఉద్యమాలకు కార్యచరణ రూపొందించుకోబోతున్నట్లు చెప్పారు. ఈ మహాసభలకు ఆల్ ఇండియా కిసాన్ సంగ్ అధ్యక్షులు డాక్టర్ అశోక్ దావాలే ప్రధాన కార్యదర్శి హన్నన్ మొల్ల, కార్యదర్శి డా. విజ్జు కృష్ణన్ హాజరవుతున్నారని తెలిపారు. ఈ మహాసభలకు ప్రాముఖ్యత ఉందని చెప్పారు. 27న భారీ ప్రదర్శన సభ నిర్వహిస్తున్నామని, మూడు రోజుల పాటు ప్రతినిధుల సభ ఉంటుందని ఈ సందర్భంగా అన్నారు. బయలుదేరిన వారిలో జున్నుతుల జనార్ధన్ రెడ్డి, శీలం అశోక్, గుండేటి వాసుదేవ్ శ్రీకాంత్, సమ్మిరెడ్డి, చెల్పూరి రాములు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా 75వ ఎన్‌సిసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆదివారం ఎన్‌సిసి 75వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గాంధీ చౌక్ బస్టాండ్‌ల గుండా ర్యాలీ నిర్వహించారు. ఎన్‌సిసి అధికారి మాట్లాడుతూ... ఎన్‌సిసి ఆవిర్భావం ఎందుకు జరిగిందో కాడేట్స్ కు వివరించారు. మన పాఠశాలలో చదివిన ఎన్‌సిసి ట్రైనింగ్ పొందిన విద్యార్థులు ముగ్గురు ఆర్మీలో చేరారని, ఈ సంవత్సరం కూడా మరొకరు ఆర్మీలో ఎంపిక కావడం మన పాఠశాలకు, మన గ్రామానికి గర్వకారణం అన్నారు. మీరు కూడా అలాగే ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు. ప్రధానోపాధ్యాయులు ఆకుల సదానందం మాట్లాడుతూ.... క్రమశిక్షణ చాలా ముఖ్యమని, కేడెట్స్ యూనిఫాం ధరించిన సైన్యం అని, మీరు గొప్పవారు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ప్రజా సమస్యల పరిష్కారానికి తొలిపొద్దు

### -- సాంస్కృతిక సారథి చైర్మన్ రసమయి బాలకిషన్

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా దూసుకెళ్తున్న రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ తొలిపొద్దు పర్యటన తిమ్మాపూర్ మండలంలోని పర్లపల్లి గ్రామంలో కొనసాగింది. వేకువ జామునే రసమయి బాలకిషన్ గ్రామానికి చేరుకుని పర్యటిస్తూ ప్రజలతో మమేకమవుతూ, సిఎం కేసీఆర్ ప్రవేశపెడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను వివరించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ నాయకుడు చిందం చంద్రమౌళి తల్లి రాధవ్వ ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించి సానుభూతి తెలిపారు.



# టివి కలను నేరవేర్చిన రూపాయి ఆలోచన

## దాతల సహాయంతో పాఠశాలలో టివి ఏర్పాటు

తిర్యాని,ప్రభాతవార్త;



తిర్యాని మండలంలోని కొలాంగూడ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు ఎన్ సునీల్ కుమార్ తన పాఠశాలలోని విద్యార్థుల కోసం టివిని ఏర్పాటు చేయాలకున్నాడు అనుకున్నదే తడవుగా అతనికి ఒక ఆలోచన వచ్చింది. విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు తనకు తెలిసిన వారందరికి వాట్సప్ ద్వారా రోజుకు ఒక రూపాయి చొప్పున నెల రోజులకు ముప్పై రూపాయాల ఆర్థిక సహాయం అందించి టివి ఏర్పాటకు సహకరించవల్సిందిగా కోరారు. దీంతో ఆ సందేశం అందుకున్నా వారందరి నుండి అనూహ్యామైన స్పందన లభించింది. దాదాపు వందమందికి పైగా రోజుకు రూపాయి చొప్పున ఒకోక్కరు 30 రూపాయాలను అందజేశారు. దీంతో దాతల సహకారంతో వచ్చిన డబ్బులు పోను టివికి అవసరమయ్యే మిగితా తన స్వంత ఖర్చులతో టివిని కొనుగోలు చేశారు. గత నాలుగు రోజుల క్రితం పాఠశాలలో టివిని మండల విద్యాధికారి ఎం వెంకటేశ్వర స్వామి, మండల ఎంఎస్‌వో ఎస్ రాము ప్రారంబించారు. కాగా ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు సునీల్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపోదించడానికి అలాగే టివి ద్వారా విద్యార్థులకు పాఠాలను బోధించడం ద్వారా విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. ఈ టివి ఏర్పాటుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఉపాధ్యాయుడు సునీల్ కుమార్ టివి ఏర్పాటుతో పాటు విద్యార్థులపై చూపిస్తున్న ప్రత్యేక శ్రద్దపట్ల విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజలు సునీల్ కుమార్‌ను అభినందిస్తున్నారు.

## వైఎస్సార్ తెలంగాణ పార్టీ నాయకుల సంబరాలు

భైంసారూరల్,ప్రభాతవార్త :



వైఎస్సార్ షర్మిల ప్రజా ప్రస్థానం పాదయాత్ర 3500 కిలోమీటర్లు పూర్తి చేసుకునన సందర్బంగా జిల్లా మైసమ్మ మండల కేంద్రంలోని కార్యాలయంలో నాయకులు కేక్‌కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ ముత్యం రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల చేపట్టిన్న ప్రజాప్రస్థానం పాదదయాత్ర 3500 కిలోమీటర్లు దాంటింది. రాజన్న సంక్షేమ పాలన తిరిగి తీసుకురావడమే ధేయంగా అక్టోబర్‌లో చేవెళ్లలో ప్రారంబించిన పాదయాత్ర ఉమ్మడి ఎనిమిది జిల్లాల పూర్తి చేసుకుని ప్రస్తుతం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో తన ప్రజాప్రస్థాన్ని విజయవంతగా కొసాగిస్తున్నారని నాయకులు అన్నారు. దేశంలో ఏ మహిళా నాయకులురాలు చేయని శాశ్వతమైన పాదయాత్ర ప్రజా సమస్యల కోసం షర్మిల సరికొత్త రికార్డు సూచించారని అన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ ఇమ్రాన్‌ఖాన్, మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్, యూనియన్ ప్రెసిడెంట్, తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ ప్రజాసంగ్రామ యాత్రను విజయవంతం చేయండి

నర్సాపూర్(జి), ప్రభాతవార్త :



ప్రజా సంగ్రామ యాత్రలో భాగంగా మండల కేంద్రంలో ఆదివారం నర్సాపూర్ మండల సమావేశాన్ని మండల అధ్యక్షుడు ఠాకూర్ అర్జున్ సింగ్ ఆధ్వర్యంలో నిర్వమించడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి రాష్ట్ర నాయకులు పెద్దోళ్ల గంగారెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ అవినీతి పాలన కుటుంబ రాజకీయాలకు వ్యతిరేకంగా ప్రజలందరూ ఒక్కటై టీఆర్ఎస్ పాలనని అంతమొందించాలని రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ పాదయాత్ర నిర్వహించడం జరుగుతుందని, కార్యకర్తలు అందరూ పాదయాత్రను విజయవంతం చేయడం కొరకు సైనికుల్లాగా పనిచేయాలని ఈ సందర్బంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మెడిసెమ్మ రాజు సంగ్రామ యాత్ర అసెంబ్లీ ప్రముఖ్ అప్పాల గణేష్ చక్రవర్తి, జిల్లా కార్యదర్శి మిట్టపల్లి రాజేంధర్, బర్కుంట నరేంధర్, బొల్లి శేఖర్, ప్రశాంత్, శ్రీధర్, ఆనంద్, గంగాధర్, అరుణ్ లాల్, మండల నాయకులు పాల్గొన్నారు.

## పాదయాత్రను విజయవంతం చేయండి

### బీజేపి మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి స్రవంతి చైతన్య

పెంబి,ప్రభాతవార్త :

బీజేపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ 5వ విడత పాదయాత్ర నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలో ప్రారంభం అవుతున్న సందర్భంగా బీజేపి కార్యకర్తలు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బీజేపి మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి స్రవంతి చైతన్య ఒక ప్రకటనలో తెలిపారు.

## బాసర అమ్మవారి సేవలో రామారావు పటేల్

బాసర,ప్రభాతవార్త :



బాసర శ్రీజ్ఞాన సరస్వతి అమ్మవారిని అనసూయ పవర్ ట్రస్ట్ చైర్మన్ రామారావు పటేల్ దర్శించుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి తీర్థ ప్రసాదాలను ఆలయ అర్చకులు అందజేశారు. వారి వెంట బాసర మాజీ సర్పంచ్ సతీష్వర్‌రావు, ముథోల్ నియోజకవర్గం మాజీ కన్వీనర్ అంతరిగి రాన్న, బాసర టౌన్ అధ్యక్షుడు జిడ్డు సుభాష్, యువజన నాయకులు బిద్దుర్ రమేష్, సూరజ్, పోశెట్టి, అశోక్, లక్ష్మణ్, గంగేష్, సూరజ్, గణేష్, సాయి విగ్నేష్, ఆకాష్, శ్రీను పటేల్, రాంపటేల్, బొట్టేసాయిలు, సిహెచ్ సాయినాథ్ పాల్గొన్నారు. అదే విధంగా ప్రముఖ వ్యాపరవేత్త శివకుమార్ సతీసమేతంగా దర్శించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావు యొక్క బాల్య మిత్రుడు సిద్దిపేటకు చెందిన ప్రముఖ వ్యాపారవత్తే అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. వీరికి ఆలయ అర్చకులు అమ్మవారి హారతినిచ్చి తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు.

## అమ్మవారిని దర్శించుకున్న భాజపా నాయకులు

బాసర,ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారిని భారతీయ బీజేపి పార్టీ ఆందోల్ అసెంబ్లీ కన్వీనర్ ఉదయ్‌బాబు దర్శనం చేసుకున్నారు. అనంతరం శ్రీ కృష్ణ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి బీజేపి నాయకులు శ్రీ కృష్ణ ఆలయ పూజారి ఘనంగా సన్మానించారు. వారితో పాటు జిల్లా ఉపాధ్యాక్షులు తాలోడ్ శ్రీనివాస్, కిషన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బలగురి నర్సింగరావు, బాసర పట్టణ అధ్యక్షుడు జిడ్డు సుభాష్, ఉపాధ్యాక్షుడు జలందర్, గంగాధర్, భోజన్న బీజేపి నాయకులు వెంట ఉన్నారు.

# నిర్మల్ వార్త

## ఆధ్యాత్మికతతోనే మానసిక ఉల్లాసం

### ఎమ్మెల్యే రేఖా శ్యామ్‌నాయక్

పెంబి,ప్రభాతవార్త :



మండలంలోని తండా గ్రామంలో జరిగిన సేవాలాల్ దేవాలయ తృతీయ వార్షికోత్సవానికి ఎమ్మెల్యే అజ్మీర రేఖాశ్యామ్‌నాయక్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసిఆర్ దేవాలయాల అభివృద్ధికి ప్రాధాన్యత కల్పించి తెలంగాణలోని ప్రతీ ఆలయానికి ప్రత్యేక నిధులు మంజూరు చేస్తున్నారని అన్నారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యేను సత్కరించి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మండలంలోని శెట్‌పల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారుర. అధ్యాత్మికతతోనే మానసిక ఉల్లాసం లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి మాజీ చైర్మన్ పుప్పాల శంకర్, తెరాస మండల అధ్యక్షుడు సల్ల నరేందర్‌రెడ్డి, వైస్ ఎంపిపి గంగారెడ్డి, సర్పంచ్‌లు పూర్ణచందర్‌గౌడ్, విలాస్, రాజు , నాయకులు గాండ్ల శంకర్, సొన్న రాజేందర్, సుతారి మహేందర్, చింతకింది రాజేందర్, పాల్గొన్నారు.

## ప్రహారిగోడ నిర్మాణానికి భూమిపూజ

పెంబి,ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని ఎస్టి బాలికల పాఠశాలలో 5 లక్షల రూపాయలతో నిర్మించే ప్రహారిగోడ నిర్మాణానికి ఎమ్మెల్యే అజ్మీరా రేఖశ్యామ్‌నాయక్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో పాఠశాల సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి మాజీ చైర్మన్ పుప్పాల శంకర్, తెరాస మండల అధ్యక్షుడు సల్ల నరేందర్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు గోదూరి సరోజ, వైస్ ఎంపిపి గంగారెడ్డి సర్పంచ్ పూర్ణచందర్ గౌడ్, రాజు విలాస్ , నాయకులు సొన్న రాజేందర్, సుతారి మమేందర్ , గాండ్ల శంకర్, కోఆప్షన్ మెంబర్ మతిన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోల్డ్ మెడల్ సాధించిన చిన్నారి

నిర్మల్, ప్రభాతవార్త :



కోట్ల విజయ్‌భాస్కర్‌రెడ్డి స్టేడియం హైదరాబాద్‌లో నేషనల్ కరాటే ఛాంపియన్ షిప్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన రాష్ట్రస్థాయి కరాటే పోటీలలో నిర్మల్ పట్టణానికి చెందిన శాన్వికా 4 సంవత్సరాల వయస్సులో గోల్డ్ మెడల్ సాధించారని అదేవిధంగా పట్టణానికి చెందిన పునం, నర్సింహా, మనీష్, అభి, అమన్, తనీష్, శ్రీతన్, మోడల్స్ సాధించారని కరాటే మాస్టర్ భూషణ్, రాజ్‌కుమార్ శంశీ తెలిపారు.

## ప్రచార రథం ప్రారంభం

*నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :*

భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపి బండి సంజయ్ కుమార్ నిర్మల్ జిల్లాలో చేపట్టే ఐదవ విడత ప్రజా సంగ్రామ యాత్రను విజయవంతం చేయాలని యాత్ర జిల్లా సహ ప్రముఖ్ డాక్టర్ మల్లికార్జున్‌రెడ్డి అన్నారు. యాత్ర ప్రచార రథం ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 28న భైంసా నుంచి ప్రజా సంగ్రామ యాత్ర ప్రారంభం అవుతుందని తెలిపారు. భైంసాలో భారీ బహిరంగ సభ ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ నాయుడి మురళీ, నాయకులు డాక్టర్ రఘునందన్‌రెడ్డి, శశిరాజ్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో షష్టిబోనాలు ప్రారంభం

### ఈస్‌గాం శివమల్లన్న స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన భక్తులు

*కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త :*



కాగజ్‌నగర్ మండలంలోని ఈస్‌గాం శివమల్లన్న స్వామి ఆలయంలో భక్తి శ్రద్ధలతో షష్టిబోనాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. భక్తులు భారీగా తరలి రావడంతో ఆలయం ప్రాంగణం సందడిగా మారింది. దూరప్రాంతాల నుండి, ఇరత రాష్ట్రాల నుండి కుటుంబ సమేతంగా వచ్చారు. ఈ సంవత్సరం కొత్తగా వచ్చిన పండిన పంటను బోనంగా వండి శివ మల్లన్న స్వామికి సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కుటుంబ సమేతంగా సహపంక్తి భోజనాలు చేశారు. భక్తులు క్యూలైన్‌లో వెళ్లి ఆలయంలో శివ మల్లన్న స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పూజారులు నరహరి శర్మ, సంతోష్ శర్మలు భక్తులచే పూజలు చేయించారు.. ఆలయానికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సూచనల మేరకు ఈస్‌గాం సర్పంచ్ మల్లేష్ గ్రామ పంచాయతీ ద్వారా మున్సిపల్ కాగజ్‌నగర్ వారి ఆధ్వర్యంలో భక్తులకు మంచినీటి సౌకర్యం కల్పించారు. అదే విధంగా భక్తులకు వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. ఈస్‌గాం పోలీసుల ఆధ్వర్యంలో పర్యవేక్షణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వేణుగోపాల్ గుప్తా, చైర్మన్ ఇందారపు రాజేశ్వర్‌రావు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేటి నుండి జిల్లాస్థాయి సైన్స్,గణితము, పర్యావరణ ప్రదర్శన

### ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా విద్యాధికారి

*కాగజ్‌నగర్‌టౌన్,ప్రభాతవార్త :*



కాగజ్‌నగర్ పట్టణంలోని ఫాతిమాకాన్వెంట్ హైస్కూల్‌లో సోమవారం జిల్లా స్థాయి 50వ జిల్లా స్థాయి సైన్స్,గణితము, పర్యావరణ ప్రదర్శన -2022-23, రాష్ట్రీయ బాల్ వైజ్ఞానిక్ ప్రదర్శణి (ఆర్‌బివిపి), ఇన్‌స్పైర్ అవార్డ్సు,మనక్ జిలాళ్ల స్థాయి ప్రదర్శ, ప్రాజక్టు కాపింటేషన్స్ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలలో చదివే విద్యార్థులు సైన్స్‌ఫేర్‌లో పాల్గొని ప్రదర్శనలు చేయనున్నట్లు జిల్లా విద్యాధికారి అశోక్ తెలిపారు. ఆదివారం సైన్స్ ఎగ్జిబీషన్ నిర్వహణ ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ ఎగ్జిబీషన్ ప్రదర్శనకు అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. సైన్స్ ఎగ్జిబీషన్‌కు వచ్చే విద్యార్థుల కోసం అన్ని వసతులు, సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు. సైన్స్ ఎగ్జిబీషన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రాష్ట్ర అటవీ, న్యాయ, పర్యావరణ శాఖా మాత్యులు అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, ఎంపీ సోయం బాపురావు,జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్, అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, జడ్పి చైర్‌పర్సన్ కోవలక్ష్మి, శాసనమండలి స:భ్యులు జీవన్‌రెడ్డి, కూర రఘోత్తమరెడ్డి, దండె విఠల్,ఎమ్మెల్యేలు కోనేరు కోనప్ప, ఆత్రం సక్కు, మున్సిపల్ చైర్మన్ సద్దాం హుస్సేన్, జిల్లా వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు హాజరు కానున్నట్లు జిల్లా సైన్స్ అధికారి కటుకం మధూకర్ తెలిపారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం

### ఎమ్మెల్యే కోనేరు కోనప్ప

*సిర్పూర్(టి),ప్రభాతవార్త :*



మండల కేంద్రంలో గొల్లవాడ కాలనీలో కోనేరుట్రస్టు ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగిందని ఎమ్మెల్యే కోనేరు కోనప్ప తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని, గెలుపు ఓటములు సహజమని అన్నారు. ఈ క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతగా నిలిచిన లెజండ్ జట్టుకు మొదటి బహుమతిగా రూ. 40 వేలతో పాటు ట్రోఫిని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ మెంబర్ కిజర్ హుస్సేన్, నాయకులు బొమ్మెన శ్రీనివాస్, మోహిజ్, ఆసిక్‌హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.


## కొత్త ఓటర్లు పేరు నమోదు చేసుకోవాలి

*కెరమెరి,ప్రభాతవార్త :*

ఓటు హక్కు కోసం 18 సంవత్సరాలు నిండిన వారు ఓటర్ లిస్టులో పేర్లు నమోదు చేసుకోవాలని కెరమెరి తహసీల్దార్ సాయన్న సూచించారు. ఆదివారం మండలంలోని ఝరి మీసేవ కేంద్రంలో ప్రజలకు ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన వారు ఓటును వినియోగించడం రాజ్యంగం కల్పించిన హక్కునని దీనికి ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేయాలని చెప్పారు. మండలంలో బూత్‌ల వారిగా ఓటర్ జాబితాను విడుదల చేయడం జరిగిందని, అందులో ఏమైనా మార్పులు చేయాలన్న, పేర్లు తొలగించాలన్న, సవరణ చేసే అవకాశం ఉందని పేర్కొన్నారు. మార్పులు చేర్పులు చేసేవారు డిసెంబర్ 8 లోపు పూర్తిచేసిన దరఖాస్తులను కార్యాలయంలో సమర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఝరి సర్పంచ్ కుమ్రం నాణేవ్వర్, మీసేవ నిర్వాహకుడు షేక్ మోయినోద్దీన్, నాయకులు ఆత్రం లక్ష్మణ్‌రావు, యూసుఫ్, కుడ్మెత భీంరావు, తదితరులు పాల్గొన్నారు.

## మదర్సాలో దుప్పట్లు, పండ్ల పంపిణి

*కెరమెరి, ప్రభాతవార్త :*



టీర్ఎస్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎంఎం హెల్ప్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎంపి మహమూద్ 2వ వర్ధంతి సందర్భంగా ఎంఎం హెల్ప్‌లైన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కెరమెరి మండలంలోని ఝరి గ్రామంలో మదర్స హజ్రత్ అబ్దుల్లా ఇబ్నే మసూద్‌లోని పిల్లలకు దుప్పట్లు, పండ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ ఎండి అహ్మద్, టీఆర్ఎస్ పార్టీ ఆసిఫాబాద్ టౌన్ అధ్యక్షుడు అహ్మద్ బిన్ అబ్దుల్లా, యాంటి కరప్షన్ రాష్ట్ర కార్యదర్శి నజీర్, నాయకులు సయ్యద్ నిసార్, షబ్బీర్, సమీర్, గౌస్, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*ధర్మపురి, ప్రభాతవార్త :*

ధర్మపురికి చెందిన శ్రీచైతన్యభారతి విద్యానికేతన్ పాఠశాలలో 1995లో పదవతరగతి చదివిన విద్యార్థులు కొండగట్టులోని బృందావన్ గార్డెన్‌లో ఆదివారం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు. పూర్వ విద్యార్థులందరూ కలిసి తమకు విద్యను బోధించిన పాఠశాల కరస్పాండెంట్, సీనియర్ జర్నలిస్టు సంగనభట్ల రామకిష్టయ్యను, అలాగే పాఠశాలలో గతంలో ఉపాధ్యాయుడిగా పనిచేసి ప్రసు _త ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రావులపల్లి వెంకటరమణను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులందరూ కలిసి తమవంతు ఏదైనా సమాజ సేవ చేయాలని నిర్ణయించుకున్నారు.

కుమ్రంభీం ఆసిఫాబాద్
వార్త



## బహిరంగ సభ ఏర్పాట్ల పరిశీలన

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ ఐదో విడత ప్రజా సంగ్రామ యాత్ర సోమవారం నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో భైంసాలో బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఆదివారం సభ ఏర్పాట్లను ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మోహన్‌రావు పటేల్ పరిశీలించారు. కార్యకర్తలకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. బహిరంగ సభతో పాటు పాదయాత్రలో కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందులో లీడర్లు సుభాష్ పటేల్, గాలి రవి, శ్రీనివాస్, దిలీప్, రామకృష్ణ, మాణిక్ దగ్గె, తదితరులు ఉన్నారు.

## డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలిస్తున్న మంత్రి

*నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :*



నిర్మల్ జిల్లా కేంద్రంలోని సిద్దాపూర్‌లో నూతనంగా నిర్మిస్తున్న డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణ పనులను రాష్ట్ర మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. సిద్దాపూర్‌లో 600 ఇండ్లను నిర్మిస్తున్నామని అర్హులైన వారందరికీ డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లను పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ముషారఫ్ ఫారూఖీ అలీ, అదనపు కలెక్టర్ హేమంత్ బోర్కడే, మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్, జిల్లా గ్రంథాలయ చైర్మెన్ ఎర్రవోతు రాజేంధర్, ఎఫ్‌ఎస్‌సిఎస్ చైర్మెన్ ధర్మాజి రాజేంధర్, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండగా ముఖ్యమంత్రి కేసీఆర్

### - జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మాట్ల మధు

*తంగళపల్లి, ప్రభాతవార్త :*



తంగళపల్లి మండలంలోని ఇందిరానగర్ గ్రామానికి చెందిన తోట భూమయ్యకి ఇటీవల ప్రమాదవశాత్తూ రోడ్డు ప్రమాదం కాగా అతని చికిత్స ఖర్చుల నిమిత్తం రెండు లక్షల రూపాయలు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును తోట భూమయ్యకు స్థానిక సర్పంచ్ పిట్ల నాగరాజు, జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షులు మాట్ల మధు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును మంజూరు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు తోట శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన దళితులకు అందని ప్రభుత్వం పథకాలు

## దళిత ప్రైవేటు టీచర్ నాగెల్లి బాబు

*ములుగు, నవంబర్ 26, ప్రభాతవార్త :*

ప్రభుత్వం దళితుల కోసం రూపొందిస్తున్న పథకాలు అర్హులైన వారికి అందడంలేదని ములుగు మండలంలోని బరిగలపల్లి గ్రామానికి చెందిన నిరుపేద దళిత ప్రైవేటు ఉపాధ్యాయుడు నాగెల్లి బాబు ఆవేదన భరితంగా గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్‌కు లేఖ ద్వారా తెలిపారు. సిఎం కేసిఆర్ ఎంతో మంచి ఉద్దేశ్యంతో ప్రవేశపెడుతున్న పథకాలు అర్హత కలిగిన వారికి అందడంలేదని ఆయన ఆవేద చెందారు. తాను ఓ నిరుపేద దళితుడిని అని తాను ఇప్పటి వరకు ఎలాంటి ప్రభుత్వ పథకాలకు నోచుకోలేదని తెలిపారు. ఇప్పటి వరకు తెలంగాణ ప్రభుత ్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలలో ఏ ఒక్కటి కూడా తీసుకోలేదని, ఎలాంటి చర, స్థిరాస్తులు లేవని, కనీసం ఉండటానికి స్వంత ఇళ్లు కూడా లేదని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళిత బంధుకు తాను దరఖాస్తు చేసుకున్నప్పటికీ తనకు ఇవ్వడం లేదని, అధికారులు, ప్రజాప్రతినిధుల చుట్టు తిరిగిన తనకు దళిత బంధు మంజూరు చేయడం లేదని ఆయన వివరించారు. గతంలో డబుల్ బెడ్రూం ఇళ్లు, 3 ఎకరాల భూమి ఉన్న వారికి కూడా దళిత బంధు ఇచ్చారని అన్నారు. తాను చదువుకున్న నిరుపేదనని, గత 30 ఏళ్లుగా ప్రైవేటు స్కూల్ టీచర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నానని ఆయన తెలిపారు. డబుల్ బెడ్రూం ఇళ్లు, 3 ఎకరాల భూమి, దళిత బంధు పథకంలో జరిగిన అవినీతి అక్రమాలపై విచారించి అర్హులైన దళితులకు న్యాయం చేయాలని నాగెల్లి బాబు మంత్రిని పత్రికా ముఖ్యంగా కోరారు.



# మేడారంపై నిర్లక్ష్యమెందుకో ...?

**-భక్తుల సమస్యల పట్ల ఏ మాత్రం పట్టింపేదీ**

**-గద్దెలపై నీడ లేకుండా టార్బిన్‌లు కిందకు పడిపోతుంటే**

**-గద్దెలపై కంకవనం కిందకు వరిగినా చూడకపాయే ..**

**-మినీ మేడారానికి ముహూర్తం ముంచుకొస్తుంది**

*తాడ్వాయి, ప్రభాతవార్త :*

ప్రపంచంలోనే ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రంగా పేరుపొందిన మేడారం జాతరపై నిర్లక్ష్యమెందుకోనని భక్తులు ఆరోపిస్తున్నారు. భక్తులకు కొంగుబంగారమైన శ్రీమేడారం సమ్మక్క సారలమ్మల దేవతలను మొక్కులు సమర్పించే భక్తులు రోజురోజుకు పెరుగుతున్నారు. పొరుగురాష్ట్రాల నుండే కాకుండా దేశ విదేశాల నుండి వేలాదిగా తరలివస్తున్నారు. గద్దెల వద్ద కిటకిటలాడి కిక్కిరిసిపోతున్నారు. భక్తులకు నీడ కల్పించేందుకు ఎండోమెంట్ అధికారులు వేసిన టార్బిన్‌లు కిందకు పడిపోతున్నాయి. అంతేకాకుండా సమ్మక్క దేవతకు మొక్కుబడిగా ఏర్పాటు చేసిన కంకవణం కిందకు ఒరిగిపోతున్న పట్టించుకోవడం లేదని అంటున్నారు. గద్దెల ప్రాంగణంలో భక్తులకు త్రాగునీరు కరువయ్యాయని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా మహాజాతర అనంతరం మినీ మేడారానికి మూడు నెలలకు మందుగానే జాతర తేదీలు ప్రకటించాల్సి ఉంది. ఫిబ్రవరిలో జరుగుతుందని, గత నెల కిందనే జిల్లా కలెక్టర్ ఆయా అధికారులకు ప్రతిపాదనలు పంపాల్సిందిగా ఆదేశించెను. పనులు చేపట్టేందుకు గాను నిధులు మంజూరు చేసేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. ఫిబ్రవరి ఇంకా మూడు నెలలో ఉన్నప్పటికి భక్తుల రద్దీ పెరుగుతున్నది. గద్దెల వద్ద భక్తులు సౌకర్యాలు కల్పించేందుకు ఎండోమెంట్ అధికారులు స్థానికంగా ఉండాలని, ఆఫీసు ఇక్కడ అధికారులు అక్కడ అనే చందంగా ఎండోమెంట్ అధికారులు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. మంత్రులు ఎన్నో దఫాలుగా స్థానికంగా ఉండాలని చెప్పినప్పటికి పట్టింపులేకుండా వ్యవహరిస్తున్నారని భక్తులు అంటున్నారు. ఆఫీసు మేడారంలో ఉండగా అధికారులు మాత్రం హన్మకొండలో ఉంటున్నారని, కేవలం సిబ్బంది మాత్రమే ఇద్దరు, ముగ్గురు ఉంటున్నారు. ఎవరైనా ముఖ్య అధికారి వస్తే ఈవో లేకపోవడంతో పూజారులే ఏర్పాట్లు చేస్తున్నారని అన్నారు.



# జంపన్నవాగు వద్ద ... జర భద్రం ...!!

**-పారిశుద్ధ్యం లోపించడంతో భక్తులు ఇక్కట్లు**

**-అధికారులకు పట్టింపులేకనే భక్తులకు తిప్పలు**

**-ఎండోమెంట్ అధికారులు కన్నెత్తి చూడకపోయే**

**-నల్లాల కింద జారిపడి నలుగురికి గాయాలు**

**-ఐటిడిఏ అధికారులైనా పట్టించుకోవాలె**

**-కళ్యాణమండపంలో హెల్త్‌క్యాంపు లేనట్లేనా ..?**



*తాడ్వాయి, ప్రభాతవార్త :*

భక్తులు స్నానాలు చేసేందుకు జంపన్నవాగు వద్ద జరభద్రంగా ఉండాలని స్నానాలు చేసేందుకు వచ్చిన భక్తులు అంటున్నారు. ఆదివారం రోజున మేడారం తరలివచ్చిన భక్తజనం జంపన్నవాగులో పుణ్యస్నానాలు చేసేందుకు వెళ్ళెను. నల్లాల కింద స్నానాలు చేస్తుండగా నీరు నిల్వ చేరి పాకురు పట్టి ఉండెను. చెత్తా చెదారం కూరికునిపోయి ఉండడంతో కాలిజారి నలుగురు భక్తులు కిందపడ్డారు. కాళ్ళకు, చేతులకు గాయాలయ్యాయి. భక్తుల వద్దకు వెళ్ళిన విలేకర్లతో మాట్లాడుతూ .. ఈ సమస్యను అధికారులు పట్టించుకోవాలని, నల్లాల కింద చెత్తాచెదారం నిల్వ చేరి పాకురు పట్టిందని, కింద పడిన నలుగురు భక్తులకు దెబ్బలు తగిలాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి రోజు వేలాదిగా మేడారం వస్తున్న భక్తులకు దేవతల దర్శనానికి ముందుగా జంపన్నవాగులో పుణ్యస్నానాలు చేసేందుకు వెళ్తున్నారు. మెట్లపై ఏర్పాటు చేసిన నల్లాల కింద స్నానాలు చేస్తున్నారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా అధికారులు ఏర్పాట్లు చేయాలని భక్తులు కోరుతున్నారు.



# అగ్రనేతలపైనే గురి ..?

**-పిఎల్‌జీవో వారోత్సవాలకు ముందుగానే ముప్పు వాటిల్లెను**

**-ఛత్తీస్‌ఘడ్ అడవుల్లో భారీ ఎన్‌కౌంటర్**

**-ఈ ఘటనలో నలుగురు హతం**

**-గుట్టపై భద్రతబలగాలను చుట్టుముట్టిన భద్రత బలగాలు**

**-ఎదురుకాల్పుల్లో పిట్టల వలె హతమైన నక్సల్స్**

**-అప్రమత్తమైన పోలీసు, ఉన్నతాధికారులు**

**-జిల్లాలో హై ఎలర్ట్ ప్రకటించిన పోలీసు బాసులు**

**-నేటి నుండి పిఎల్‌జీఏ వారోత్సవాలు**

*తాడ్వాయి, ప్రభాతవార్త :*

ఏజెన్సీ ప్రాంతంలో ప్రజాజీవనం ప్రశంతంగా ఉన్నప్పటికి మావోయిస్టు నక్సల్స్ తరుచూ ఏదో ఒక సంఘటనకు పాల్పడుతుందగా అప్రమత్తమైన పోలీసుబాసులు తెలంగాణ సరిహద్దుల్లో పోలీసు బలగాలను మొహరించారు. ఇదిలా ఉండగా ఈ నెల 28 నుండి పిఎల్‌జీవో వారోత్స వాలను నిర్వహించాలని మావోయిస్టు పార్టీ డివిజన్ కమిటీలు, కేంద్ర కమిటీ ప్రతినిధులు బహిరంగంగానే ప్రకటించారు. ఈ క్రమంలో ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా సరిహద్దులో దండకారణ్యం అడవుల్లో గుట్టపై మకాం వేసి వారోత్స వాల నిర్వహణకు గోదావరి దాటి వెళ్ళాలని ఏజెన్సీ ప్రాంతంలోని ప్రజలను భాగస్వాములను చేయాలని, వ్యూహరచన చేస్తున్న క్రమంలో పక్కా సమాచారం అందడంతో భద్రత దళాలు ఆ గుట్టను చుట్టుముట్టాయి. మావోయిస్టు నక్సల్స్ వేసిన మకాంను భద్రత బలగాలు చక్రబంధంలో బంధించినట్లుగా వ్యవహరించడంతో ఇరువర్గాల మధ్యన హోరాహోరీ కాల్పులు జరిగాయి. తప్పకుండా అగ్రనేతలు ఈ గుట్టపై ఉన్నారనే నమ్మకంతో పోలీసు బలగాలు విరుచుకుపడ్డాయి. నక్సలెట్‌లు భారీ మొత్తంలో ఉండడంతో పోలీసు బలగాలు తుపాకుల గుండ్ల వర్షం కురిపించారు. దీంతో తుపాకీ తూటాకు బలైన నక్సలెట్‌లు నేలకొరికి హతం అయ్యారు.ఈ సంఘటనలో భారీ మొత్తంలో కీలక సమాచారం, ఎస్ఎల్ఆర్ తుపాకులు, 303 తుపాకులు, ఏకే47 తుపాకులు స్వాధీనం చేసుకున్నారు. ఛత్తీస్‌ఘడ్ అడవుల్లో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో ములుగు, కరీంనగర్ జిల్లాలో జరిగిన సభ్యులు కానీ అగ్రనేతలు కానీ ఎవరైనా ఉన్నారా అని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా ఎదురుకాల్పుల్లో తప్పించుకుపోయినా నక్సలెట్‌ల కోసం అడవులను జల్లెడ పడుతున్నారు. ఇదిలా ఉండగా ఉమ్మడి జిల్లాలో పోలీసు బాసులు జిల్లాలో హై అలర్ట్ ప్రకటించారు. అన్ని పోలీసుస్టేషన్‌లను అప్రమత్తం చేశారు. ఈ నెల 28 సోమవారం నుండి పీఎల్‌జీవో వారోత్స వాలు జరగనున్నాయి. దీనికి ముందుగానే పోలీసులు వారోత్స వాలు జరగకుండా ఎదురుదెబ్బ తగిలేవిధంగా ఎన్‌కౌంటర్ చేసి కోలుకోలేకుండా చేశారు.

# కొమురం భీం విగ్రహం ఏర్పాటు చేయాలని తీర్మాణం

*ములుగు, నవంబర్ 27, ప్రభాతవార్త :*

ములుగు జిల్లా కేంద్రంలో కొమురం భీం విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ములుగులోని ఉద్యోగుల విశ్రాంతి భవనంలో శుక్రవారం ఆదివాసీ ఉద్యోగులు. ప్రజాప్రతినిధులు, యువకులు అందరు పాల్గొని తీర్మానం చేయడం జరిగింది. విగ్రహం ఏర్పాటుపై ములుగు జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మంకిడి రవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ములుగు జిల్లా వైద్యాధికారి డా. అల్లెం అప్పయ్య హాజరయ్యారు. విగ్రహం ఏర్పాటులో ప్రతి ఒక్కరు శక్తివంచన లేకుండా తమవంతు సహకారం అందించాలని తెలిపారు. ఈ సమావేశంలో అటవీశాఖ అధికారి వజ్జ నరసయ్య, సర్పంచులు స్వామి, సదానందం, వెంకటస్వామి, యూత్ కాంగ్రెస్ నాయకులు మంకిడి పూర్ణచందర్, తుడుందెబ్బ నాయకులు అరెం నారాయణ, వజ్జ రాజు, ఈక కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



# అపూర్వం... ఆత్మీయం..

**బచ్చన్నపేట, నవంబరు27 ప్రభాతవార్త :**

మండలంలోని లిమ్రా గార్డెన్‌లో పోచన్నపేట జడ్పీపాఠశాల 2007–08తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు సమ్మేళనం నిర్వహించారు. ఆదివారంజరిగిన ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనం 15ఏళ్ల తదుపరి అందరు ఒకేవేదికపై కలిసి ఆత్మీయత చాటుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను పిలిపించుకుని పాదాభి వందనం చేసి చిన్ననాటి గుర్తులను జ్ఞాపకం చేసు కున్నారు. ఈ బ్యాచ్ విద్యార్థులు ఇకపై ఎవరికి ఆపద వచ్చినా ఒకరినొకరు కొంతమేర సహాయ పడాలని, తోచినంత తోడ్పాటును అందించుకోవాలని అనుకున్నారు. అందరు ఒకే వేదికపై కలిసి చిన్ననాటి పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. అనంతరం పూర్వ విద్యార్థులు వారి



కుటుంబాలతో కలిసి సామూహికంగా కలిసి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో గురువులు మూర్తి, లక్ష్మారెడ్డి, బాల కుమార్, రవీందర్, ఐలయ్య, కిషన్, శ్రీనివాస్, అశోక్, సబిత, కవిత, సరస్వతి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# పోస్టాఫీసులో పొదుపు పథకాలపై అవగాహన

**జనగామ టౌన్, నవంబరు27 ప్రభాతవార్త :**

పోస్టాఫీసులో లభించే వివిధ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జనగామ అసిస్టెంట్ సూపరింటెండెంట్ పశ్చిమ సబ్ డివిజన్ అధికారి మూల రమాదేవి కోరారు. జనగామ పట్టణంలోని సంతోషిమాత గుడి ఆవరణలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో మూల రమాదేవి హాజరై మాట్లాడుతూ పోస్టాఫీసులో వివిధరకాల సేవింగ్ బానయంక్ అకౌంట్లు, రికరింగ్ డిపాజిట్‌లు, టైమ్ డిపాజిట్లు, సుకన్య సమృద్ధి యోజన, మంత్లీ ఇన్‌కం స్కీం, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, నేషనల్ సేవింగ్ సర్టిఫికెట్, కిసాన్ వికాస పత్రం, సీనియర్ సిటిజన్‌సేవింగ్‌స్కీం, పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స, గ్రామీణ తపాల జీవితబీమా, ప్రధానమంత్రి సురక్ష బీమా



యోజన, ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన, అటల్‌పెన్షన్ యోజన తదితర పథకాలపట్ల పూర్తి అవగాహన కలిగేలా వాటి గురించి వివరించారు. అలాగే పోస్టల్‌సేవలు, ఇండియన్‌పోస్టల్ పేమేంట్స్ బ్యాంక్‌సేవల గురించి కూడా పూర్తి అవగాహన కల్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో జనగామ హెడ్‌పోస్టాఫీస్, బచ్చన్నపేట, మద్దూరు, జనగామబజార్, చేర్యాల, ముస్త్యాల, మర్రిముచ్చాల, పెంబర్తి సబ్‌పోస్ట్‌మాస్టర్లు, బ్రాంచ్ పోస్ట్‌మాస్టర్లు, జనగామ మెంబర్ ఓవర్‌సీర్స్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాంత్ కుటుంబానికి ఆర్థికసహాయం

**పాలకుర్తి, నవంబరు27 ప్రభాతవార్త :**

మండలంలోని తొర్రూరు గ్రామానికి చెందిన పసులాది శ్రీకాంత్ ఇటీవల ప్రమాదవశాత్తు మరణించడంతో ఆ కుటుంబానికి మహాత్మా హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకులు గంటా రవీందర్ ఆరువేల రూపాయలు ఆర్థికసహాయం ఆదివారం అందచేశారు. అదేవిధంగా మండలంలోని గూడూరు గ్రామంలో ఇటీవల రామస్వామి మరణించడంతో చుక్కారామయ్య ఫౌండేషన్ ద్వారా 50కిలోల బియ్యం అందించారు. ముత్తారం గ్రామంలో భిక్షపతి మరణించడంతో తోటి మిత్రులు కుటుంబానికి చేయూత ఇచ్చి 20వేలు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు నాయిని మల్లారెడ్డి, కొంరయ్య, రామయ్య ఫౌండేషన్ అధ్యక్షుడు ఎం.పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి నోచని గోపాల్‌స్వామి తండా..

## - పట్టించుకోని పాలకులు... అధికారులు..

**రఘునాథపల్లి, నవంబరు27 ప్రభాతవార్త :**

రఘునాథపల్లి మండలంలోని గోవర్ధనగిరి గ్రామపంచాయతీ పరిధిలో గోపాలస్వామి తండాలోని గిరిజనులు అభివృద్ధికి నోచుకోక ఆమడదూరంలో ఉన్న పాలకులు పట్టించుకోవడం లేదని జనగామ జిల్లా సేవాలాల్ సేన జిల్లా కమిటీ సందర్శించి తండాలో ఉన్న సమస్యలను పరిశీలించి తండా వాసులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వారు తమ తండాసమస్యలను తెలియచేశారు. ప్రధానంగా సర్పంచ్ తండా అభివృద్ధి విషయంలో తండాలోనెలకొన్న సమస్యలపై పలుమార్లు చెప్పుకున్నా పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తంచేశారు. తమకు కనీస మౌలిక వసతులు లేని పరిస్థితిలో ఉన్నా స్పందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అదేవిధంగా జాతీయ రహదారి నుంచి కోతులకుంట చెరువుకట్ట మీదుగా గోపాల్‌స్వామి తండాకు వచ్చే మట్టిరోడ్డు సుమారులు నాలుగు కిలోమీటర్ల దూరం మట్టిరోడ్డు ద్వారానే వ్యవసాయ పనులకు, నిత్యావసరాలకు, విద్యార్థులు పాఠశాలకు, కళాశాలకు వెళ్లాలని,రోడ్డుకు ఇరువైపులా కంచెట్లుపెరిగి మరమ్మతులేనికారణంగా గుంతలు ఏర్పడి ప్రమాదాలకు గురవుతున్నామన్నారు. వర్షాకాలంలో బురదమయం, గుంతలతో ద్విచక్రవాహనాలు రాలేక కనీసం కాలినడకన కూడా వెళ్లలేని దుర్భర స్థితి ఏర్పడుతుందని ఆవేదనవ్యక్తంచేశారు. అనారోగ్యం సమస్యలు తలెత్తితే తండాకు 108అంబులెన్స్ వాహనం రాలేని పరిస్థితిలో ఉందన్నారు. తండాకు స్కూల్ బస్సులు కనీసం ప్రైవేటు వాహనాలు కూడా రాకపోవడంతో వాహనాలకోసం బస్సుకోసం విద్యార్థులందరు గోవర్ధనగిరి స్టేజీ వరకు నడుచుకుంటు వెళ్లుతూ ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. తండాలో నీటి నిల్వతో ఈగలు, దోమలతో అనేక రోగాల పాలవుతున్నామని తెలిపారు. ఇప్పటికైనా తండా సమస్యలపై సంబంధిత అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి చొరవ తీసుకుని మౌళిక వసతులు కల్పించి వెంటనే తండాలకు బీటిరోడ్డు మంజూరుచేసి నిర్మాణం చేపట్టాలని సేవాలాల్‌సేన జిల్లా కమిటీ తరుపున డిమాండ్‌చేశారు. సమావేశంలో సేవాలాల్‌సేన జిల్లా అధ్యక్షులు ధరావత్ శంకర్‌నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు బానోతు మహేందర్‌నాయక్, భూక్యరాజునాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి కుర్ర రంగయ్యనాయక్, సృజన్‌నాయక్, బానోతు శ్రీనివాస్‌నాయక్, బానోతు విజయ్‌కుమార్, ధరావత్‌రవి, భూక్య మురళి, బానోతు ప్రశాంత్, జాటుతోనరసింహ, రామన్న పాల్గొన్నారు. ఒటు పాండు, పిట్టల కుమార్, శాడ ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల సంక్షేమశాఖ విలీనం రద్దుచేయాలి

**స్టేషన్‌ఘన్‌పూర్, నవంబరు27 ప్రభాతవార్త :**

వికలాంగుల సంక్షేమ వాఖ విలీనం వెంటనే రద్దుచేయాలని ఎన్పీఆర్‌డీ జనగామ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తోట సురేందర్ పిలుపునిచ్చారు. ఆదివారం స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలోని కొత్తపల్లి గ్రామంలో పోచమ్మ గుడి ప్రాంగణం వద్ద అలాగే తాటికొండ గ్రామంలో శివాలయం ప్రాంగణం వద్ద ఆయా గ్రామాల సంఘం మండల నాయకులు గండిరాజు, పులిగిల్ల రాజయ్యల అధ్యక్షతన సంఘం గ్రామ కమిటీల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశాలకు ఎన్పిఆర్‌డీ జనగామ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తోట సురేందర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ 1983సంత్సరంలో ఆనాటి సీఎం ఎన్‌టీఆర్ వికలాంగుల సంక్షేమం ఆలోచించి వికలాంగులకు ప్రత్యేక శాఖ ఉండాలని ఏర్పాటు జరిగిందన్నారు. కానీ కేసీఆర్ ప్రభుత్వంపై ఉద్యోగుల భారం ఎక్కువ అవుతుందని శాఖల విలీనంతో వికలాంగుల సంక్షేమశాఖలో విలీనం చేసి వికలాంగుల జీవితాలతో ఆటలాడుకుంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికైనా సీఎం కేసీఆర్ స్పందించి వికాంగుల సంక్షేమశాఖ విలీనం రద్దుచేయాలని లేకుంటే రానున్న ఎన్నికల్లో కేసీఆర్‌కు పతనం తప్పదని హెచ్చరించారు. అదేవిధంగా తెలంగాణ గడ్డపై ఎన్పీఆర్‌డీ అఖిలభారత 3వ వహాసభలు డిసెంబరు 26, 27, 28తేదీల్లో హైదరాబాద్‌లో నిర్వహిస్తున్నామని వికలాంగులు సభకు అధికసంఖ్యలో హాజరై జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షుడు పిట్టల కుమారస్వామి, కార్యదర్శి ఆకారపు కుమార్, సహాయ కార్యదర్శి రడపాక యాదగిరి, మండల నాయకులు కామల శ్రీనివాస్, కొత్తపల్లి గ్రామ నాయకులు గండిరాజు, గోవిందురాజు, ధారా అరుణ, తాటికొండ గ్రామ నాయకులు ప్రతాపగిరి రవికుమార్, గాదె రాము లు, అనంతపురం బుచ్చయ్య, రడపాక యశోద, పాల్గొన్నారు.



# అమరుల త్యాగంవల్ల కేసీఆర్ కుటుంబానికి లబ్ధి చేకూరింది

**స్టేషన్‌ఘన్‌పూర్, నవంబరు27 ప్రభాతవార్త :**

ఎంతోమంది అమరుల ప్రాణత్యాగం వల్ల తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డదని, దాని ఫలితం కేసీఆర్ కుటుంబానికి లబ్ధి చేకూరిందని బీజేపీ జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత్‌రెడ్డి తెలిపారు. ఆదివారం స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలోని శ్రీరస్తు ఫంక్షన్‌హాల్‌లో రాష్ట్రనాయకులు బొజ్జపల్లిసుభాష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బీజేపీ జిల్లా కార్యవర్గ సమావేశానికి దశమంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలను మాయ మాటలతో మాయచేస్తున్న సీఎం కేసీఆర్ నియంత పాలనకుచరమగీతం పాడే రోజులు దగ్గరపడ్డాయని అన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే కేసీఆర్‌కు దళితబంధు, గిరిజన బంధు, నిరుద్యోగ భృతి గుర్తుకు వస్తాయని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త కృషిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో బీజేపీ జిల్లా ఇన్‌చార్జి పాపారావు, రాష్ట్ర నాయకులు కేవీఎల్‌ఎన్.రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఉడుగుల రమేష్, జిల్లా కార్యదర్శులు శివరాజ్‌యాదవ్, వరంగల్ పార్లమెంట్ కో కన్వీనర్ ఇనుగాల యుగంధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**రఘునాథపల్లి, నవంబరు27 ప్రభాతవార్త :**

మండలంలోని ఖిలాషాపురం జడ్పీ హైస్కూల్‌లో నాలుగు దశాబ్దాల అనంతరం పదవ తరగతి విద్యనభ్యసించిన 1982–83బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఆనాడు విద్యాబుద్దులు నేర్పించిన ఆనాటి ఉపాధ్యాయులైన చాడ వెంకట రామ్‌రెడ్డి, ఎర్ర హనుమంతరావు, దామోదర్‌రెడ్డి పరమాత్మ, రాజేంద్ర పసాద్, శ్రీనివాసరావు, మిర్యాల రమేష్‌లను వారు ఘనంగా సత్కరించి పాదాభివందనం చేశారు. పూర్వ విద్యార్థులంతా ఒక్కచోట చేరి ఆనాటి గత స్మృతులను గుర్తుచేసుకుని సంతోషం వ్యక్తంచేశారు. అనంతరం వారి మనో భావాలను ఒకరినొకరు పంచుకుని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులైన బాల్నె రమేష్, మంగు భాస్కర్, ఆకుల సత్య నారాయణ, శ్రీభాష్యంమధుమోహన్, రాజశ్రీ, నాగరాణి, పాల్గొన్నారు.



# ఒకేచోట మూడుతరాల కుటుంబ సభ్యులు

**బచ్చన్నపేట, నవంబరు27 ప్రభాతవార్త :**

బంధాలు, బంధుత్వాలు పలుచగా అవుతున్న ప్రస్తుత పరిస్థితులలో జనగామ పట్టణానికి చెందిన బుస్సా సిద్దయ్య–వెంకటమ్మ కుటుంబ సభ్యులు ఆదివారం బచ్చన్నపేట మండలం కొడ్వటూరు గ్రామంలో అత్యంత ఆనందోత్సాహాల నడుమ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా మూడు తరాల కుటుంబీకులు కలుసుకుని ఆత్మీయ అనుభూతి పొందారు. వారికి ఆరుగురు కుమారులు, నలుగురు కుమార్తెలు ఉన్నారు. వారి సంతానం 188మంది కలుసుకుని ఆడి పాడి ఉల్లాసంగా గడిపారు. కార్యక్రమంలో బుస్సా నాగమల్లయ్య, అల్లాడి మోహన్‌రావు, జిల్లా మల్లేశం, దాసబాబురావు, బుస్సా సిద్దేశ్వర్, కంచర్ల సిద్దేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



# మోడీ నోట... నేతన్న మాట

**- జి 20 లోగోను ప్రధానికి పంపిన వెల్ది హరిప్రసాద్**


**- మూడు రోజుల పాటు మగ్గంపై నేసిన లోగో**

**- జి 20 కి అతిథ్యం ఇవ్వడం గర్వకారణం అంటూ లేఖ**

**సిరిసిల్ల బ్యూరో, నవంబర్ 27, ప్రభాతవార్త:** దేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీ నోట సిరిసిల్లకు చెందిన యువ నేత కళాకారుని ప్రతిభ గురించి ప్రస్తావించడం ఆందరికి ఆసక్తిని రేపింది. నేత కళాకారుడు నేసి పంపిన జి 20 లోగో గురించి మాట్లాడడంతో జాతీయ స్థాయిలో ప్రాదాన్యత సంతరించుకుంది. ఆదివారం మన్ కీ బాత్ కార్యక్రమంలో సిరిసిల్ల పట్టణానికి చెందిన యువ నేత కళాకారుడు వెల్ది ప్రసాద్ గురించి దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రస్తావించి ప్రశంసలు కురిపించారు. జి 20 లోగోతో పాటు సదస్సుకు మన దేశం అతిద్యం ఇవ్వడం గర్వించదగ్గ విషయమంటూ ఒక లేఖను ప్రదానికి పంపించారు. వచ్చే ఏడాది జి 20 సదస్సుకు బారత్ అతిథ్యమివ్వడం బారతీయులందరికి గర్వకారణమని లేఖలో పెర్కొన్నారు. తెలంగాణలోని సిరిసిల్లకు చెందిన నేత కళాకారుడు పంపిన జి 20 లోగోను పోటీ ద్వారా ఎంపిక చేశారు. హరిప్రసాద్ పంపిన లోగో అద్బుతమైన బహుమతిని అందుకోగానే ఆశ్చర్యపోయినట్లు మోడీ తెలిపారు. తెలంగాణలోని ఒక జిల్లాలో ఉన్న ఒక నేతన్న కూడ జి 20 లాంటి






శిఖరాగ్ర సదస్సుతో ఎంతగా అనుసందానమయ్యాడో చూసి తాను సంతోషించినట్లు మన్ కీ బాత్‌లో ప్రకటించారు. ఇలాంటి పెద్ద సమ్మిట్‌ని దేశం నిర్వహించడం వల్ల హృదయం ఉప్పొంగిపోయిందని హరిప్రసాద్ లాంటి చాల మంది తనకు లేఖలు పంపినట్లు ప్రదాని తెలిపారు. నేత కళాకారుడు వెల్ది హరిప్రసాద్ మగ్గంపై అనేక అద్బుతాలు సృష్టిస్తూ ముందుకు సాగుతున్నాడు. మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రధానమంత్రి మోడీ హరిప్రసాద్ పంపిన జి 20లోగో అంశం ప్రస్తావించడంతో జాతీయ స్థాయిలో ఆయన ప్రతిభ మారుమోగుతోంది. జి 20 లోగో మూడు రోజుల పాటు శ్రమించి మగ్గంపై నేసినట్లు హరిప్రసాద్ తెలిపారు. ఇప్పటికే దబ్బునంలో దూరే చీర, సూదిలో దూరే చీరలను తయారు చేసి ప్రశంసలు అందుకున్నాడు. ప్రధాని హరిప్రసాద్ పేరు ప్రస్తావించడంతో బిజెపి నాయకులు ఆయనను సన్మానించడంతో పాటు అనేక మంది అభినందనలు తెలుపుతున్నారు.

**హరిప్రసాద్‌ను సన్మానించిన బండి సంజయ్:** జి 20 లోగోను నేసి ప్రధానమంత్రి మోడీతో ఆలోచనత్మాకంగా పంచుకున్నందుకు నేత కళాకారుడు వెల్ది హరిప్రసాద్‌ను బిజెపి రాష్ట్ర అద్యక్షులు బండి సంజయ్ ఘనంగా సన్మానించారు. నేత కళాకారుని నైపుణ్యాన్ని చూసి గర్వపడుతున్నట్లు సంజయ్ పెర్కొన్నారు.

## ఓటు రాజ్యాంగం కల్పించిన హక్కు : కలెక్టర్ ఆర్‌వి కర్ణన్



**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** దేశంలో అర్హులైన పౌరులందరకి ఓటు రాజ్యాంగం కల్పించిన హక్కు అని జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్ అన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఆదివారం నగరంలోని కోతిరాంపుర్ ప్రభుత్వ పాఠశాల, మానకొండుర్ ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు నమోదు పోలింగ్ బూత్‌లను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ నమోదు ప్రక్రియను పరిశీలించి బూత్‌స్థాయి అధికారులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని, 17 సంవత్సరాలు నిండినా వారు కూడా ఓటరు జాబితాలో ముందస్తుగా పేర్లు నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవలన్నారు. 17, 18 సంవత్సరాలు నిండినా ప్రతీ పౌరునికి ఫారమ్ 6, సమర్పించే విధంగా చర్యలు తీసుకోవలన్నారు. బూత్‌స్థాయి అధికారులు ప్రతి ఇంటికి వెళ్లి వివరాలు నమోదు చేయలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సిఈఓ ప్రియాంక, అర్బన్ తాహసీల్దార్ సుధాకర్, బూత్‌లెవల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన విద్యావిధానం వెనక్కి తీసుకోవాలి

**- ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర బాలికల కన్వీనర్ మక్కపల్లి పూజ**



**జగిత్యాల టౌన్, ప్రభాతవార్త :** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్‌ఎఫ్‌ఐ జగిత్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని కస్తూర్బా గాంధీ ఆశ్రమ పాఠశాలలో నూతన విద్యావిధానం అంశంపై సెమినార్ నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిలుగా రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మక్కాపల్లి పూజ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూజ మాట్లాడుతూ నూతన విద్యావిధానం (ఎన్‌ఎఫ్‌ఐ) వెనక్కి తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆమె డిమాండ్ చేశారు. ఈ న్యూ ఎడ్యుకేషన్ పాలసీ వల్లదేశంలో కార్పొరేటీకరణ కాషాయకరణ పెరిగిపోతూ విద్యా వ్యతిరేక విధానాలను అమలుపరిచే విధంగా చిలక జోస్యం వాస్తు శాస్త్రాలని తీసుకువస్తూ విద్యార్థులను మూడత్వంలోకి నెట్టువేసే విధంగా కోర్సులను ప్రవేశపెట్టడమే కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పనిచేస్తుందని దీని ద్వారా విద్యార్థులు తీవ్ర పోతుందని ఆమె తెలియజేశారు. ఈ నూతన విద్యావిధానాన్ని వెనక్కి తీసుకోవాలని ఆమె కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదే విధంగా డిసెంబర్‌లో హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలో జరిగే జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని ఆమె కోరడం జరిగింది. ఉద్యమాలకు వేదిక ఆయన ఉస్మానియాలో జరుగుతుంది. కావున ఈ మహాసభలను విజయవంతం చేయాలని ఆమె ఈ సెమినార్లో కోరడం జరిగింది. దేశంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ మహాసభలలో చర్చలు జరుగుతాయని రానున్న రోజుల్లో వాటి పరిష్కారం కోసం పోరాటాలు మరింత దృక్పథం చేస్తామని ఆమె తెలియజేశారు.

# గుప్త నిధుల పేర మోసం చేస్తున్న ముఠా అరెస్ట్





**- వివరాలు తెలిపిన గోదావరిఖని ఎసిపి**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** మంత్రాలు, చేతబడులు, గుప్త నిధుల పేరుతో ప్రజలను మోసం చేస్తున్న ముఠాను గోదావరిఖని వన్‌టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఆదివారం గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎసిపి గిరి ప్రసాద్ అరెస్ట్ వివరాలను వెల్లడించారు. అమాయకులను టార్గెట్ చేసుకొని మంత్రాలు, చేతబడులు, గుప్త నిధుల పేరుతో మోసం చేస్తున్న అప్పాల లక్ష్మణ్, లీలమ్ పాండు రాజు, గంగారపు వినయ్, వాసం రాజేష్ అనే నలుగురిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. గోదావరిఖని సబ్ డివిజన్ పరిధిలో వీరు అమాయకులను టార్గెట్ చేసుకొని మంత్రాలు, చేతబడులు, గుప్త నిధుల పేరుతో నమ్మబలికి మోసం చేశారని, మొత్తం 28.20లక్షల రూపాయల మోసానికి పాల్పడ్డట్లు తెలిపారు. గోదావరిఖని వన్‌టౌన్ సిఐ రమేష్‌బాబు ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి వీరిని చాకచక్యంగా పట్టుకున్నట్లు ఎసిపి తెలిపారు. ముఠాను పట్టుకున్న బృందాన్ని ఈ సందర్భంగా అభినందించారు. వీరి వద్ద నుంచి 1.50లక్షల రూపాయల నగదు, 5 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ప్రజలు ఇలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ విలేకరుల సమావేశంలో గోదావరిఖని వన్‌టౌన్ సిఐలు రమేష్‌బాబు, ప్రసాద్ రావు, రామగుండం సిఐ కణతల లక్ష్మినారాయణ, ఎస్‌ఐలు ఉన్నారు.

# క్రీడలలో తెలంగాణ రాష్ట్రం అగ్రగామిగా ఉండాలి








**- రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలను ప్రారంభించిన వినోద్ కుమార్**

**వేములవాడ, ప్రభాతవార్త :** క్రీడలలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా ఉండేందుకు క్రీడాకారులు కృషిచేయాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు వినోద్ కుమార్ అన్నారు. స్వర్గీయ చెన్నమనేని రాజేశ్వరరావు శతజయంతి ఉత్సవాల సందర్భంగా వేములవాడ జూనియర్ కళాశాల మైదానంలో ఆదివారం 7వ రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించారు. పోటీలను మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, ఎమ్మెల్యే రమేష్‌బాబుతో కలిసి ఆదివారం వినోద్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుందన్నారు. రాజేశ్వరరావు లేకున్నా జ్ఞాపకాలు త్యాగాలు గుర్తుండేలా ఆయన జీవనం కొనసాగిందని కొనియాడారు. ప్రజల కోసం ధన్యవాదాలు కోసం తుపాకీ పట్టి పోరాటం చేసిన ఘనత రాజేశ్వర్‌రావుకే దక్కుతుందన్నారు. ఆనాడు ఎత్తిపోతల కోసం ఎంతో వేచిచూసిన రాజేశ్వరరావు కల నేటికి నెరవేరిందని ఆయన ఉంటే ఎంతో సంతోషించే వారని తెలిపారు. ప్రభుత్వ రంగంతో పాటు క్రీడలలో ఉన్న వారికి ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లను కల్పించేందుకు ప్రయత్నం చేస్తామన్నారు. చెన్నమనేని రాజేశ్వరరావు గ్యాలరని ఆయన సందర్శించారు. ఈ కార్యక్రమంలో టిఆర్‌ఎస్ పార్టీ ఎంపీపీలు, జడ్పీటీసీలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.